THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

DEBATES.

OFFICIAL REPORT

Ninth day of the Fourth Session of
The Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 19th February, 1970.
The House met at Half-past-Eight of the Clock.
(Sri K. Ramanatham in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

INDUSTIAL DEVELOPMENT IN RAYALASEEMA

161—

* 190 (1562) Q.— Sri P. Venkatesham (Dharmavaram) :— Will hon· the Chief Minister be pleased to state :

(a) whether the Government have taken any steps to improve the economic condition of Rayalaseema industrially : and

(b) if not, the steps now proposed to be taken by the Government in this regard ?

The Chief Minister (Sri K. Brahmananda Reddy) :— (a) Yes Sir.

A list of industries established in Rayalaseema area in Private Sector and a list of industrial estates started by Government in the area are placed at the table of the house.

(b) Does not arise·

LIST OF LARGE AND MEDIUM SCALE INDUSTRIES IN RAYALASEEMA.

VIDE ANSWER TO CLAUSE (a) OF LEGISLATIVE ASSEMBLY QUESTION 1562 (STARRED).

S.No.	Name of firm.	Products.
Chittoor District.		
1.	Messrs. Chittoor Co-operative Sugars Limited, Chittoor.	Sugar.
2.	M/s. Venkatachalapathy Mills Ltd., Tirupathi, Chittoor District.	Cotton Yarn.

(1)	(2)	(3)
3.	M/s. Thirupathi Cotton Mills Ltd., Renigunta.	Cotton Yarn
4.	M/s Nutrine confectionery, Chittor.	Confectionery.
5.	M/s. Mopeds (India) Ltd., Tirupathi.	Mopeds.
Anantapur District.		
1.	M/s. Andhra Co-operative Spinning Mills Ltd., Guntakal, Anantapur District.	Cotton Yarn.
2.	M/s. Super Spinning Mills Ltd., Hindupur, Anantapur District.	Cotton Yarn.
3.	M/s. Srinivasa Oils and Fertilisers, Kalluru.	Oil cake and oil.
4.	M/s. Rayalaseema steel Rerolling Mills, Guntakal, Anantapur District.	Steel Rerolling products.
5.	M/s. Radhakrishna Vegetable Oil Products, Kalluru, Anantapur District.	Vanaspathi and Oil Cake.
Kurnool District		
1.	M/s. Rayalaseema Mills Ltd., Adoni.	Cotton Yarn.
2.	M/s, Adoni Cotton Mills, Adoni.	Cotton Yarn.
3.	M/s. Adoni Spinning and Weaving Mills Ltd., Adoni.	Cotton Yarn.
4.	M/s. Yemmiganur Spinning Mills Ltd., Yemmiganur, Kurnool District.	Cotton Yarn.
5.	M/s. Alimchand Topandas Oil Mills, Adoni.	Oil Cake and Oil.
6.	M/s. Adoni Fertilizers Manufacturers, Adoni.	Oil Cake and Oil.
7.	M/s. Tungabhadra Industries Ltd., Kurnool.	1. Vanaspathi 2. Oil Cake. 3. Tin containers. 4. Glycerine. 5. Refind Oil etc.
8.	M/s. Panyam Cements and Minerals Industries Ltd., Bethemcherla, Kurnool District.	Cement.
Cuddapah District.		
1.	M/s. Andhra Cotton Mills, Proddatur.	Cotton Yarn.

LIST OF SHEDS CONSTRUCTED BY GOVERMENT IN INDUSTRIAL ESTATES AND ASSISTED PRIVATE INDUSTRIAL ESTATES IN RAYALASEEMA UPTO 31-12-1969.

Industrial Estate	Construction of sheds	Allotment.	Working.
1. Cuddapah	20	20	17
2. Nandyal	10	10	8
3. Sadlapalli	10	9	9

Assisted Private Industrial Estate	*Developed*	*Allotted*	*Occupied*	*Working*
1. Chittoor	42	31	14	10 (Under construction 4)
2. Thirupathi	30	27	1	(Under construction 1)
3. Proddatur	46	17	12	5
4. Anantapur	38	26	26	10
5. Adoni	44	14	7	7

శ్రీ పి. వెంకటేశం :—ప్రైవేటు కాపిటల్ చాలా తక్కువగా వస్తున్నది. కాబట్టి, సెంట్రల్లీస్పాన్సర్డు స్కీములు ఏవైనా రాయలసీమ ప్రాంతంలో అమలు జరపడానికి ప్రభుత్వ ఆలోచనలో వున్నదా? ప్రైవేటు ఇండస్ట్రీస్ ద్వారా అభివృద్ధి అయ్యే అవకాశం ఏమీ కనబడడంలేదు. అందువలన సెంట్రల్లీ స్పాన్సర్డు ఇండస్ట్రీస్ ఏవైనా పెట్టడానికి ఆలోచన వున్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ప్రస్తుతం ఏమీ లేవు. కాని, వు యార్ ట్రైయింగు సెవెరల్ వేస్, సర్.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—ఇప్పుడు సెంట్రల్ సెక్టర్‌లో వచ్చేవన్నీ హైదరాబాదు చుట్టూ పెట్టేబదులు, కొన్ని రాయలసీమలో కూడా పెట్టడానికి సజెస్టు చేయవచ్చును గదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—డిస్పర్సల్ ఆఫ్ ఇండస్ట్రీస్ సెవెరల్ ఏరియాస్‌లో పెట్టాలని సెవెరల్ ఏరియాస్‌లో షుగర్ ఫ్యాక్టరీస్ పెట్టాలని; తరువాత, సిమెంటు ఫ్యాక్టరీ స్థాపించాలని, ఏ సెక్టర్‌లోనయినా సరే; అవి కూడా ప్రయత్నం చేస్తున్నాం. బేరియం కెమికల్స్ కొరకు కూడా ప్రయత్నం చేస్తున్నాం. చాలా ఎటెంప్ట్స్ చేయడం జరుగుతున్నది.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు) :—ముఖ్యమంత్రిగారు చిత్తూరుజిల్లాకు వచ్చినప్పుడు రాయలసీమలో పర్యటించినప్పుడు ట్రాక్టర్ ఫ్యాక్టరీ రాయలసీమకు హార్డుకోర్ రీజియన్‌లో, ఎక్కడయినా పెట్టించడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. దానిగురించి ఏమైనా ప్రయత్నం చేశారా? ఇప్పుడు ఆ ట్రాక్టర్ ఫ్యాక్టరీ ఎక్కడ పెట్టడానికి ఆలోచనలో వున్నది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ట్రాక్టర్ ఫ్యాక్టరీ అని లేదు; ఒకటి మటుకు హైదరాబాదు ఏరియాలో వస్తుంది; ప్రైవేట్ సెక్టర్‌లో. ఇంకా వచ్చేవి అక్కడ బెజవాడ ఏరియాలో, రాయలసీమ ఏరియాలోకి ప్రయత్నం చేస్తున్నాం.

శ్రీ వి. సి కేశవరావు (సంతనూతలపాడు) :—స్టేట్‌లో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు విషయంవచ్చినప్పుడల్లా తెలంగాణా రీజియన్ అనో, రాయలసీమ రీజియన్ అనో అంటున్నారు; కాని ఆంధ్ర ఏరియా విషయం మాత్రం రావడం లేదు. ఆంధ్ర రీజియన్ డెవలప్‌మెంటుకు ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—అది కూడా చేస్తున్నాం; విశాఖపట్నం ఆంధ్ర ఏరియాలోదే కదా.

శ్రీ చల్లా సుబ్బారాయుడు (తాడిపత్రి) :—రాయలసీమ ఏరియా మైసూరు స్టేట్‌కు బోర్డర్‌గా వున్నందువల్ల, అక్కడ ఎలక్ట్రిసిటీ టారిఫ్ రేట్స్ తక్కువగా వున్నందువల్ల రాయలసీమలోవున్న ఇండస్ట్రియలిస్టు రాయలసీమను ప్రిఫర్ చేయకుండా, మైసూరు ఏరియాలో ఇండస్ట్రీస్ స్థాపిస్తున్నారు. ఆ లోపాన్ని సవరిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—కొత్తగా ఇండస్ట్రీస్ పెట్టేవారికి సంబంధించి కొన్ని ఇన్సెంటివ్స్ యిచ్చామనే సంగతి తమకు కూడా తెలుసు.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :—ఢిల్లీలో జరిగిన ఛీఫ్ మినిష్టర్స్ కాన్ఫరెన్స్‌లో బాక్‌వర్డ్ ఏరియాస్‌ను ఇండస్ట్రియల్‌గా డెవలప్ చేయడానికి—కొన్ని కన్‌సెషన్స్ యివ్వాలనే డెసిషన్ తీసుకున్నట్లుగా తెలుస్తున్నది. రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డువారు నియమించిన సబ్—కమిటీ కొన్ని స్పెసిఫిక్ రికమెండేషన్స్ చేసినది. వాటికి సంబంధించి గవర్నమెంటు ఏమి కన్‌సెషన్స్ యివ్వబోతున్నది ? ఆ వివరాలు చెబుతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇండస్ట్రియల్లి బాక్‌వర్డు స్టేట్స్‌లో—రెండు ఏరియాస్ డెవలప్ చేయడానికి. వారు స్పెషల్‌గా కొంత ఎసిస్టెన్స్ యిస్తామని అన్నారు. అందులో ఒకటి రాయలసీమ ఏరియాగా వుంటుంది.

శ్రీ బి. రత్నసభాపతి :—కన్‌సెషన్స్ ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—దానికి సెపరేట్ కొశ్చన్ వెయ్యాలి. లేక, ఇండస్ట్రీస్ డిమాండు వచ్చినప్పుడు మాట్లాడినా వివరాలు తెలుస్తాయి.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—రాయలసీమ అభివృద్ధి కాలేదనేది నగ్నసత్యం. దానికి కారణం పవర్ షార్టేజా ? లేక ఆర్థిక యిబ్బందులా ? ఏ కారణంవలన రాయలసీమ ఏరియా యీ విషయంలో వెనుకబడివున్నది ? మీ అభిప్రాయం ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ప్రైవేట్ సెక్టర్ విషయమై రాష్ట్రం మొత్తం మీద. జనరల్‌గానే యీ పరిస్థితి వున్నది, అందులో రాయలసీమకూడా వున్నది. అందుకని, ఎప్పటికప్పుడు లైసెన్సింగ్‌గాని, యితర విషయాలు వచ్చినప్పుడు,

కేంద్రప్రభుత్వానికి తెలియజేస్తున్నాం. తరువాత, యిక్కడ వున్నవారిని ఎంకరేజ్ చేయడంకూడా జరుగుతున్నది. ఇంక, తమరు అక్కడవున్న రా మెటీరియల్‌ను దృష్టిలో పెట్టుకొని స్పెషల్‌గా ఏదయినా చెబితే, దానినికూడా ఎంకరేజ్ చేస్తామని మనవిజేస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—ఈ రీజియన్స్‌ను మొత్తంగా బ్లాక్ వర్దుగా ట్రీట్ చేసి ఇండస్ట్రీస్ యొక్క లొకేషన్ ఆలోచిస్తారా; లేక ఏ రీజియన్‌లో నయినా, బ్లాక్‌వర్డు ప్రాంతాన్ని తీసుకుంటారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది ఎక్కడవున్నప్పటికి, ప్రతి బ్లాక్‌వర్డు ప్రాంతాన్ని మనం స్పెషల్‌గా కన్సిడర్ చేయవలసివుంటుంది.

శ్రీ యస్. వేమయ్య (సర్వేపల్లి) :—టేబుల్‌పై పెట్టినదానిలో— అసిస్టెడ్ ప్రైవేట్ ఇండస్ట్రియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ అని, ఇండస్ట్రియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ అని రెండు హెడ్స్‌గా పెట్టారు. అందులో తిరుపతి తీసుకుంటే—50 అనుకుంటే 27 ఎలాట్ అయి, ఒకటి మాత్రమే అయినది. తతిమ్మావాటిలో కూడా పరిస్థితి యిట్లాగేవున్నది. ఎందుకు యిట్లా జరుగుతున్నది? కన్‌స్ట్రక్షన్‌లో వున్న యిబ్బందులేమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : –కొన్ని యిబ్బందులు వుంటాయి. వాటిని కూడా ప్రాసెస్ చేస్తున్నాం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—రత్నసభాపతిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆలోచిస్తున్నాం అన్నారు. రాయలసీమ బోర్డు వారు యింతవరకు ఏమి స్కీమ్సు తయారుజేశారు? అందులో వేటిని అమలు జరుపదలచుకున్నారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆ రిపోర్టు యింకా ప్రభుత్వానికి రాలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—చీఫ్ మినిస్టర్సు కాన్ఫరెన్స్‌లో— రెండు యూనిట్స్‌గా ఆలోచించడానికి నిర్ణయించారు; అందులో ఒకటి రాయలసీమ అన్నారు........

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—యూనిట్ కాదు; ఏరియాస్ రెండు. Each area will be roughly equal to the area of a normal district. ఆ ఏరియాస్‌లో ఇండస్ట్రీస్ రావడానికి కొంత సహాయం వస్తుందని చెప్పినారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎమౌంట్ ఏమాత్రం ఉంటుంది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —ఆ విషయం యిప్పుడు మనవిచేయలేను.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌ను ఏ బేసిస్‌పైన యీ ఇండస్ట్రీస్ ఆంధ్రప్రదేశ్‌లో ఎలోకేట్ చేస్తారో, నిర్ణయిస్తారో చెప్పగలరా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఏ బేసిస్ అని కాదు—ఏది వీలైతే దానిని యిక్కడ పెట్టవలసినదిగా కేంద్రాన్ని అడుగుతున్నాం. ఏరియాను సిఫార్సు చేస్తున్నాం. అదిగాక, ప్రైవేట్ ఇండస్ట్రియలిస్టు గనుక ముందుకువస్తే, అప్లికేషన్ పెడితే, వారు యిక్కడ ఇండస్ట్రీస్ పెట్టడానికి సుముఖంగా వుంటే, వెనువెంటనే దానిని ప్రోసెస్ చేసి మేము కేంద్ర ప్రభుత్వానికి పంపుతున్నాం. మాశక్తి వున్నంత వరకు సహాయం చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాం.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :—'రాయల సీమ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు ; అని ప్రశ్న. అంటే, యిప్పుడు రాయలసీమలో పరిశ్రమలు పెట్టడానికి వున్న రూల్సును ఏమైనా రిలాక్స్ చేస్తారా; లేక వాటికి కావలసిన ఫండ్సును ఎక్సెస్‌గా ఇవ్వడానికి ప్రయత్నిస్తారా; ఏవిధంగా అక్కడ పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నేను యిప్పుడు మనవిచేశానుగదా. ఒక ఇండస్ట్రియల్ ఏరియా వస్తుంది; దానికి మనం యిచ్చే స్పెషల్ యిన్సెంటివ్స్ మనం ఇవ్వడం కూడా జరిగింది.

శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యం (గుడివాడ) :—భారీ పరిశ్రమల అభివృద్ధి కొరకేనా, యీ తోడ్పాటు? లేక, గ్రామీణ, కుటీర పరిశ్రమలగురించి కూడా ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అదికూడా చూస్తూనేవున్నాం.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—రాయలసీమ ఏవిధంగా బాక్‌వర్డ్ ఏరియా అని డెవలప్ చేస్తున్నామంటున్నారో అదేవిధంగా అంతకంటే అండర్ డెవలప్డు, నెగ్లెక్టెడ్ అయిన శ్రీకాకుళం జిల్లాలలో ఒక నిర్దుష్టమైన ప్రాతిపదిక మీద పరిశ్రమలు పెట్టడానికి ఆలోచిస్తారా? అక్కడ యిప్పటికే చాలా డిస్‌కంటెంట్‌మెంట్ పెరుగుతున్న దృష్ట్యా యీ విషయం ఆలోచిస్తారా? కోస్తాజిల్లాల విషయంకూడా చెబుతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—కోస్తా ప్రాంతం ఏమాత్రంకూడా నెగ్లెక్టు చేయలేదు. శ్రీకాకుళమును రాయలసీమతో పోల్చడం అంత సరైనది కాదు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—శ్రీకాకుళం జిల్లావిషయం ఆలోచిస్తారా లేదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అక్కడకూడా జూట్ పరిశ్రమ మున్నగు వాటి విషయం ఆలోచిస్తున్నాము.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—టేబిల్ మీద ప్రయివేటు సెక్టారులోని ఎగ్జిస్టింగ్ యిండస్ట్రీస్ లిస్టు పెట్టారు. In the question (b) is "if not, the steps now proposed to be taken by the Government in this regard?

What is the assistance rendered to the existing industries? What are the Government's propsals to develop that area by resorting to any public sector industries. It is simply stating some of the industries that are in existence. In no way they are connected to these industries.

Sri. K. Brahmananda Reddy:—But that is the question. What am I to do. They asked about the existing industries.

Sri D. Venkatesham:—I agree. But the steps propose for the development of that area by the Government and secondly how much this Government is going to help the existing industries?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అదేనేను యిందాకటినుంచి మనవిచేశాను. ఇకముందురోజులలో ప్రభుత్వం ఏవిధంగా చేయాలనేది తీవ్రంగా ఆలోచిస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి:—పంజాబు రాష్ట్రములో చిన్న చిన్న పరిశ్రమలు అభివృద్ధిచెందుతున్నాయి. అదేవిధంగా మన రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టడానికి ఒక సలహా సంఘాన్ని పంపించి, ఎక్స్ప్లోర్ చేసి, పరిశ్రమలు ప్రారంభించుతారా? తరువాత, రేణిగుంటలో ఒక కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ రాబోతుందని చెబుతున్నారు, అది ఈ సంవత్సరం వస్తుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—రేణిగుంట ఫ్యాక్టరీ వస్తుందనుకొంటున్నాము ఇండియా గవర్నమెంటుకుకూడా సిఫార్సుచేయడం జరిగింది. అక్కడ షేర్ కాపిటల్ వసూలుచేయటానికి కూడా రెడీగా వున్నారు. ప్రభుత్వం కూడా కొంత డబ్బు పెట్టడానికి సంసిద్ధంగా వున్నది. ఇండియా గవర్నమెంటుకు సిఫార్సు చేశాము. తొందరలోనే వస్తుందని ఆశిస్తున్నాము. తరువాత, పంజాబు రాష్ట్రంలోని పరిశ్రమల విషయం చూడడం జరిగింది. ఇప్పుడు ప్రత్యేకంగా కమిటీ అవసరం లేదు. సి. పి. కె. రావుగారి ప్రశ్న ఒకటి వుంది. ఈ డెవలప్‌మెంటు బోర్డుకు వచ్చిన తరువాత యీ మధ్య రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని యూనిట్స్ ఎంకరేజి చేశామనేది ఒక ప్రశ్న వస్తోంది. అప్పుడు వారుకూడా అడగవచ్చు.

Statutory Powers to Telangana Regional Committee

162 —

* 45 (1765) Q.—Sarvasri P. O. Satyanarayana Raju (Yemmiganur), S. Vemayya and Poola Subbaiah (Yerragondipalem):—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Central Government has agreed to give statutory powers to Telangana Regional Committee;

(b) if so, the branches that will be covered by the statutory powers; and

(c) when is it likely to be implemented?

Sri K. Brahmananda Reddy:—(a) The issue of enforcement of powers of the Regional Committee is under consideration of the Government of India. (b) Does not arise. (c) Does not arise.

ఇదివచ్చినజవాబు. కాని, యీవేళ పేపరులోవచ్చింది, అందరూచదవవచ్చు.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :— ఈరీజినల్ కమిటీకి పవర్సుచాలా ఎన్‌లార్జ్ చేశారు సర్వీసెస్ అండు బడ్జెటు సపరేట్ డిస్కషన్ అన్నారు. 45 కోట్లరూపాయలు కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకులోనుగా యిస్తే అలోను తెలంగాణాప్రాంతములో ఖర్చుచేయాలని ప్రెస్సులోవచ్చింది. ఇది మనప్రభుత్వానికి సంబంధంపున్నదా ? మనప్రభుత్వం దానిని ఒప్పుకొని ఈనిర్ణయంచేసిందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆ రిపోర్టు అంతా నేను పూర్తిగా పరిశీలించనిదే యిప్పుడు ఏమీచెప్పలేను.

శ్రీ ఎస్. వేమయ్య:—ప్రెస్సులో కొంత వచ్చింది అనుకోండి. దానినిగురించి యీప్రభుత్వానికి అందేవుండాలి. ఏయే విషయాలలో పవర్స యిచ్చారుఅనేది ముఖ్యమంత్రిగారు ఒకస్టేట్‌మెంటుచేస్తే తెలుస్తుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : —వచ్చినతరువాత. సభ్యులంతా చదివిన తరువాత ఏమిఅభిప్రాయాలో ఏమిటో తెలుస్తుంది.

శ్రీ ప్రగడకోటయ్య :—ఇండియాగవర్నమెంటువారు నిన్నప్రకటించడం జరిగినప్పటికీ ముఖ్యమంత్రిగారు ఈవిషయాలలో యింతకుముందుగానే చాలా దీర్ఘంగా చర్చించివుంటారు. సర్వీసెస్‌కూడా ఆంధ్ర, తెలంగాణా అని రెండు భాగాలుగా విడదీయాలని డిపార్టుమెంటులనుకూడా వారి అభిప్రాయాలు కోరారని, ఆ డిపార్టుమెంటులుకూడా వారి అభిప్రాయాలు యిచ్చారని అంటున్నారు. ఇది యింటెగ్రేషనుకు సహాయపడుతుందంటూరా లేక యిట్ అమౌంట్స్ టు సెపరేషన్ అంటూరా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— నేను పేపరులో చూచినంతవరకూ The methods of recruitment for subordinate services అంటే the principles and methods of recruitment తప్ప యిండివిడ్యువల్ అపాయింట్‌మెంట్సుకాదు.

Sri Pragada Kotiah :—Are these proposals going to help integration or disintegration?

Sri K. Brahmananda Reddy ;—The subordinate services are already under Regional Committee that the employment should be from the local area and all that. How they should be recruited and what manner....

శ్రీ ఆర్. మహానంద :—ఆ రిపోర్టు వచ్చిన తరువాత శాసనసభకు నివేదించి శాసనసభ అభిప్రాయం తెలుసుకుంటారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—బడ్జటు డిస్కషను వస్తుంది. డిమాండ్సు వస్తాయి. డిస్కషను చేయవచ్చు.

శ్రీ ఎస్. వేమయ్య :—సెంట్రల్ గవర్నమెంటునుంచి ఏమి వచ్చిందో తెలియదని చెబుతున్నారు. సెంట్రల్ గవర్నమెంటుకు మన ప్రభుత్వం తరఫున ఏయే పవర్సు యివ్వాలనే ప్రతిపాదన పంపారో చెబుతారా ?

Sri K. Brahmananda Reddy :—I want notice, Sir.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :—ఈవేళ పేపర్లలో సెంటర్ ఎన్‌లార్జస్ టి. ఆర్. సి. పవర్స్, అనివున్నది. The Government today decided to enlarge the powers of the Telangana Pradesh Regional Committee enabling it to recommend to the State Government legislative or executive action including matters on financial commitment వెంకటరెడ్డిగారు అడిగిన ప్రశ్నమీద పరిశీలిస్తాము అని, యింకా ఫైనలు కానట్లు చెబుతున్నారు. సెంట్రల్ గవర్నమెంటు డెసిషను యిచ్చినట్లు పేపర్లో వున్నది ఆ డెసిషనుపై యింటర్‌వీన్ కావడానికి యీ స్టేటు గవర్నమెంటుకు అధికారం ఉన్నదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నా అభిప్రాయం చెప్పాలంటే—నేను పరిశీలించాలని చెప్పాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :-భార్గవా కమిటీ ఫలితాలు, వాంఛూ కమిటీ ఫలితాలు, సెంట్రల్ కాబినెట్ చర్చల ఫలితాలు—యీ మూడూ కలిపి సెంట్రల్ గవర్నమెంటు ప్రకటన చేశారు. అది సెంట్రల్ గవర్నమెంటు స్టేటు గవర్నమెంటుకు చెప్పి చేశారా ? స్టేటు గవర్నమెంటుకు తెలియకుండా చేశారా? ఇది సెంట్రల్ గవర్నమెంటు-కాబినెటు నిర్ణయంగా చెప్పారా ? సర్‌ప్లస్ 27 కోట్లు వచ్చిందనీ, వాంఛూ కమిటీలో క్రింద లెవెలులో రిక్రూటుమెంటు యివ్వ డానికి ఒప్పుకున్నారనీ వచ్చింది. ఇది ఎంతవరకూ ముఖ్యమంత్రిగారికి తెలుసు? తెలిస్తే వివరాలు చెప్పగలరా ? వాంఛూ కమిటీ రిపోర్టు, భార్గవా కమిటీరిపోర్టు మాకు యిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—భార్గవా కమిటీ రిపోర్టు వారు రిలీజు చేసి వుండవచ్చు. వారు రిలీజు చేసినపుడు వారి పర్మిషను తీసుకొని కావాలంటే ప్రింటుకూడా చేయించి గౌరవసభ్యులకు అందజేయిస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈవేళ వచ్చినదాంట్లో నాలుగు పాయింట్సు వున్నాయి. ఆ నాలుగు పాయింట్సు మీదా మన ప్రభుత్వాన్ని కన్సల్టుచేశారా ? దీనికి ముఖ్యమంత్రిగారి అగ్రిమెంటుఉన్నదా ? లేకపోతే యింకా ఫైనల్ కన్సల్టేషన్ అవసరంవున్నదా ? ఈ ఎన్‌లార్జుమెంట్ ఆఫ్ పవర్సుమీద మమ్ములను ఎన్‌లైటెన్‌చేస్తారా ?

Sri K. Brahmananda Reddy :—Too early to enlighten Sir.

శ్రీ బి. రత్నసభాపతి :—మన అసెంబ్లీ సమావేశమవుతున్న ఈ రోజులలో ఆంధ్రప్రదేశ్‌కు యింతముఖ్యముగా సంబంధించిన విషయాన్ని కేంద్రప్రభుత్వం ప్రెస్‌లో అనౌన్స్ చేసినప్పుడు సభ్యులకు అందజేయవలసినబాధ్యత ప్రభుత్వానికి వున్నదికదా. అనౌన్సుమెంటు అయిపోయింది. ఈ నాడైనా సభ్యులకు అందచేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఈనాడేకాదు. ఈమధ్యనే—యీవేళ బడ్జటు ప్రజంటుఅయి అందరూ తిరిగివచ్చేటప్పటికి నాలుగురోజులుపట్టుంది. ఈలోపుగానే ప్రింటుచేయడానికి ప్రయత్నంచేస్తాను.

Sri G. Raja Ram (Balkonda) :—May I know under what procedure and under what rules, the Bhargawa Committee has been constituted. Whether the Government of Andhra Pradesh agreed for its constitution and whether it has agreed to be bound over by the decisions of the Bhargawa Committee ? Whether it is under a Commissions's Act or any other Act ?

Sri K. Brahmananda Reddy:—The Government under their powers have appointed a Committee and the Committee has submitted its report· —భార్గవా కమిటీ ఎనౌన్స్ చేసినది తమకు తెలుసును. పార్లమెంటులోనే ఎనౌన్స్ చేసారు.

శ్రీ జి. రాజారాం :—ఏ రూల్సు ప్రకారం ఎనౌన్స్ చేసారు? దేని క్రింద ఎనౌన్స్ చేసారు?

Sri K. Brahmananda Reddy :—The Government of India under their powers have appointed a Committee and that Committee has submitted its report·

Sri G. Rajaram :—What are the powers of the Government of Indi ? Under the Regional Committee Order, if there is any dispute between the Regional Committee and the Government of Andhra Pradesh it shall be referred to the Governor for a final decision and the Governor is the competent authority to arbitrate. Is it a fact or not, whether the Government of Andhra Pradesh has not agreed for the constitution of Bhargava Committee and he has no say in it?

Sri K. Brahmananda Reddy :—What all I know is that the Government of India have appointed Bhargava Committee and this was accepted by everybody.

Sri G Rajaram :—When there was a dispute between the Regional Committee and the Government of Andhra Pradesh, the rule clearly says that it shall be referred to the Governor and he alone is competent to give a decision or to appoint a Committee, or arbitrate or do anything. So, was the Bhargava Committee appointed in consultation with the Governor of Andhra Pradesh?

Sri K. Brahmananda Reddy :—A separate question may be put, Sir.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :— ఈ రోజు పత్రికలలో వచ్చిన విషయమై కేంద్ర ప్రభుత్వం మన ప్రభుత్వాన్ని కన్సల్ట్ చేసి నిర్ణయాలు తీసుకున్నారా, లేకపోతే లేదా? రెండవది. చీఫ్ సెక్రటరి గారు కాన్ఫరెన్సు పెట్టి డిప్యూటీ సెక్రటరీ లెవెలు నుంచి తెలంగాణా, ఆంధ్ర బేసిస్ మీద ప్రమోషన్లు నిర్ణయం చేసారనేది నిజమేనా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : —రెండవది నిజంకాదు. మొదటిది కన్సల్ట్ చేసినంతవరకు చేస్తారు.

DRY BATTERY CELLS FACTORY AT NELLORE

163—

* 382 (2251) Q.—Sri R. Mahananda :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether there is a proposal before the State Govern · ent to establish a Dry Battery Cells Factory at Nellore;

(b) whether the Central Government is considering to grant a licence to private persons on co-operative basis; and

(c) what is the estimated cost of this and the approximate production per year?

Sri K. Brahmananda Reddy :-(a) Yes, Sir. Sri P. Obul Reddy of 31, General Patters Road, Madras-2 has been granted a letter o intent by Government of India to set up a Dry Battery Cells Unit at Nellore.

(b) No other proposal application for setting up a Dry Battery Cells Unit has been received and forwarded to the Government of India.

(c) It is estimated that the total capital cost of the project of Shri P. Obul Reddy would be over Rs. One crore. The production capacity approved by Government of India is 60 million Nos. of dry cells.

శ్రీ ఆర్. మహానంద :—ఇది ఎప్పుడు ప్రారంభిస్తారు? ఇక్కడ పెట్టే ఫాక్టరీలో ఆంధ్రకు సంబంధించిన ఎంప్లాయీస్ ఉండేట్లు ప్రభుత్వం ప్రయత్నం చేస్తారా? అక్కడ ఛీఫ్ ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా ఆంధ్రకు సంబంధించిన వారినే వేయడానికి సిఫారస్సు చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—మనం సిఫార్సు చేయడం ఏమిటి? ఆయన ఫాక్టరిని పెడుతున్నాడు. పెడుతున్నాడని మనం సంతోషిస్తున్నాము. ఆయన లోకల్ పీపుల్‌నే సాధ్యమైనంతవరకు తీసుకుంటాడని అనుకోవాలి ఆయన తెలుగువాడే కనుక.

శ్రీ ఆర్. మహానంద :—సాధ్యమైనంతవరకు అంటే ఇప్పుడు జరిగేట్లే అన్యాయం జరుగుతుంది.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—ఇది పబ్లిక్ సెక్టరుది కాదు. ప్రవేటు సెక్టరుది. ఐనప్పటికి లోకల్ పీపుల్‌కు ఎంప్లాయిమెంటు వచ్చే ఏర్పాట్లు జరుగుతాయి.

శ్రీ కె. మునుస్వామి :-ఇట్లా అనడంవల్లనే ఆంధ్రులకు అన్యాయం జరుగుతోంది. ప్రవేటు సెక్టరైనా, పబ్లిక్ సెక్టరైనా స్కిల్డ్ వర్కర్స్ అనే పేరుతో ఇతర ప్రాంతాలనుంచి తెచ్చుకోవడం జరుగుతోంది. అట్లా మొదట తెచ్చుకున్నప్పటికి ఇక్కడ వారికి ట్రయినింగ్ ఇచ్చిన తరువాత వారినిపంపి మనవారికే ఎంప్లాయిమెంటు ఇస్తే మన పరిశ్రమలు వృద్ధి అవుతాయి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇలాంటిది ఆలోచించవలసిన పనిలేదు. పెట్టక పెట్టక ఒకరు పరిశ్రమ పెడతామనంటే ఇటువంటి ప్రశ్నలు వేస్తే ఎట్లా? He is as much as Andhra as any one else. Therefore, he will do as he should do.

MANUFACTURE OF CABLE IN THE STATE

164—

* 258 (1820) Q.—Sri P. O. Satyanarayana Raju :—Will hon the Chief Minister be pleased to state:

(a) the quantity of cable manufactured in our State during 1968-69;

(b) the quantity of cable exported to Foreign countries during 1968-69; and

(c) the Foreign exchange earned through the same ?

The Minister for Commerce (Sri P. Ankineedu Prasada Rao):- (a) Cable=9,000 KMS (Kilometers) ; Enamelled Wire=215 MT.

(b) Exports to the tune of Rs. 50,000 during 1969 were made to Kuwait and Singapore and there are Rs. 1,69,365 worth orders on hand.

(c) Rs. 50,000 during 1969.

Sri V C. Kesava Rao :— May I know Sir, whether this Cable Factory is working to its full capacity ?

Sri P. Ankineedu Prasada Rao : - This question concerns exports. There are 17 manufacturing units in Andhra Pradesh which are manufacturing and some of them are producing and some are not producing.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కేబుల్స్ ఇక్కడ తయారు చేస్తున్నారా? ఏ కంపెనీ తయారుచేస్తున్నది? క్రొత్తగా కేబుల్స్ ఫాక్టరీ పెడతాము అంటున్నారు. దాని పరిస్థితి ఏమిటి?

శ్రీ పి. ప్రసాదరావు :—కేబుల్స్‌లో మూడు రకాలున్నాయి. కేబుల్స్, కండక్టర్స్, ఎనామిల్డ్ వైర్స్—అని మూడు రకాలు. మూడింటిని సాధారణంగా కేబుల్స్ అనే అంటున్నారు కండక్టర్స్, ఎనామిల్డ్ వైర్స్ 17 యూనిట్లలో తయారు అవుతున్నాయి. వాటిని గురించి చెప్పాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సపూర్) :—విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి అన్నారు. ఏ దేశాలకు ?

Sri P. Ankineedu Prasada Rao :—I said in my answer ; they are Kuwait and Singapore.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—టెలిఫోను వైర్స్ కాపర్ వైర్స్ వేస్తే దొంగతనం చేస్తున్నారని కాపర్, అల్యూమినియం కలిసి వేస్తున్నామని

అంటున్నారు. అవి మన రాష్ట్రంలో తయారు చేస్తున్నారా? ఏమాత్రం ప్రొడక్షను అవుతున్నది?

Sri P. Ankineedu Prasada Rao:—There are three types of cables. One is conductor wire, a material which offers a low resistance for electric current. This is produced in our State; 9,000 K. Ms. was produced.

Dr. T. S. Murty:—Is it copper or alluminium that is used?

Sri P. Ankineedu Prasada Rao:—Generally copper is used.

ABOLITION OF THE POSTS OF JOINT DIRECTORS OF INDUSTRIES DEPARTMENT

165—

* 186 (1147) Q.—Sri C. V. K. Rao:—Will hon the Chief Minister be pleased to state:

(a) whether the Government abolished the posts of Joint Directors of industries and integrated them into District Development Boards;

(b) whether District Development Boards have undertaken installation or encouragement of any industries in the District; if so, in how many Districts and which industries; and

(c) what are the industries started so far in East Godavari district and in particular, Kakinada?

Sri K. Brahmananda Reddy:—(a) The Offices of the Regional Joint Director of Industries have been abolished But the posts of Joint Directors of Industries have not been abolished. These posts are utilised on a state wide basis.

(b) and (c) Yes Sir.

The information is placed on the table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE
Vide Answer to Clause (b) and (c) of L. A. Q. No. 1147 (Starred)

The number of units registered in the State after the formation of Development Boards upto 31-12-1969 are furnished below:

S. No.	Name of the District	No. of units registered after formation of Development Boards upto 31-12-1969.
(1)	(2)	(3)
1.	Hyderabad (Twin Cities)	606
2.	Hyderabad (Rural)	76
3.	Warangal	181
4.	Khammam	50
5.	Nalgonda	195
6.	Karimnagar	123

(1)	(2)	(3)
7.	Medak	104
8.	Nizamabad	140
9.	Mahaboobnagar	124
10.	Adilabad	68
11.	Srikakulam	168
12.	Visakhapatnam	216
13.	East Godavari	970
14.	West Godavari	260
15.	Krishna	826
16.	Guntur	465
17.	Nellore	260
18.	Chittoor	288
19.	Cuddapah	241
20.	Kurnool	234
21.	Anantapur	236

The total number of Units registered after formation of Development Boards in East Godavari is 970. The categories of industries are noted below:

1. Light Engineering Industries
2. Manufacture of Automobile components
3. Assembly of Radio sets
4. Chemical and Fertilizer Units
5. Soaps and Cosmetics
6. Ceramic Units
7. Leather Units
8. Manufacture of fountain pens
9. Food based Industries
10. Agro Based Industries
11. Textile Units
12. Others

Industries registered at Kakinada :

1. Manufacture of automobile components
2. Light Engineering Industry
3. Chemical and Fertilizer Unit
4. Pharmaceuticals Unit
5. Glass ware Unit
6. Food products
7. Textiles
8. Others

శ్రీ సి. వి. కె. రావు :— జిల్లా డెవలప్‌మెంట్ బోర్డులు కలెక్టరు అనే సింగిల్ అథార్టీ క్రింద కాన్‌సంట్రేట్ ఐపోయి ఉంది. ఇది ఒక ఎక్స్‌పెరిమెంటల్ బేసెస్ క్రింద నడుపుతున్నాం అంటున్నారు. ఇది ఓవర్ బర్డెన్ ఐపోయింది కనుక ఎబాలిష్ చేస్తారా అని అడుగుతున్నాను.

Sri K. Brahmananda Reddy :— The question is with regard to industries.

శ్రీ సి. వి. కె రావు :—ఇండస్ట్రీస్ కాదు. అగ్రికల్చరు, వెటర్నరీ.... అన్ని జిల్లా డెవలప్‌మెంటు బోర్డులలో కేంద్రీకృతమై ఉన్నాయి. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కూడా సరిగా లేదు.

Sri K. Brahmananda Reddy :— The District Development Boards are the proper authority for encouraging small units for each district. Now, it has been decided by Government that the District Development Board will be hereafter Number one committee of the Zilla Parishad.

శ్రీ బి. నిరంజనరావు :— ఇక్కడ ప్రశ్న ఒకటైతే స్టేటుమెంటు మరొకటి పెట్టారు. ముఖ్యమంత్రిగారు చూసి ఉండరు. కృష్ణా జిల్లాలో 886 యూనిట్లు రిజిష్టర్ చేసాం అన్నారు. ఎన్ని పరిశ్రమలు పెట్టారో, ఎట్లా ఉన్నాయో అడిగారు. స్టేటుమెంటులో చాలా రోజీ పిక్చర్ ఇచ్చారు యూనిట్లు రిజిష్టర్ చేసారు అంటున్నారు తప్ప అవి ఏమిటో చెప్పలేదు. A misleading statement has been placed on the table of the House. Will the Chief Minister place another statement on the table of the House showing the entire picture of the industries that are started by the District Development Boards?

Sri K. Brahmananda Reddy :— One thing I can say. Because this is a question put by Sri C. V. K. Rao, I said that the total number of units registered in East Godavari after the formation of the District Development Boards upto 31-12-1969 is 970 and out of these 763 units have gone into production. With regard to other districts, I will certainly collect the information.

శ్రీ జి. వెంకటరెడ్డి :— డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంటు బోర్డు ఏర్పాటు అయిన తరువాత 760 లఘుల చిల్లర యిండస్ట్రీస్ బిగిన్ చేసినారని చెప్పినారు. It shows that after the formation of the district development boards, the work in all respects including industries is satisfactory. Then why did the Government decide to abolish these district development boards and entrust that work to the Number One Committee of the Zilla Parishad? That Committee is not properly represented.

Sri K. Brahmananda Reddy :—They have done quite a good work. But we have not abolished the development boards. The development board used to consist of the Collector as Chairman. Now, hereafter it will be Number One Committee and that Committee also is presided over by the Collector and the Chairman of the Zilla Parishad is a Member. The idea is to associate some more members of the Zilla Parishad with this development board in a way to enlarge the personnel of that development board. As you know, Sir objection has been voiced several times on the floor of this House that only

2 people are associated with the work and other non-officials also like M.L.As. are not associated. Therefore, the Number One Committee will be the development board committee for the district, and some legislators, Panchayat Samithi Presidents and others would also be included in that Committee.

శ్రీ ఎస్ వేమయ్య :— ఇక్కడ టేబిలు మీద పెట్టిన స్టేటుమెంటులో రిజిస్టరయిన యూనిట్సు గురించి చెప్పారు అందులో 7, 8 ఐటెమ్సులో యింత వరకు ఏమి ఫుడ్ ప్రోడక్ట్సు తయారు చేశారు? ఎంతవరకు వుపయోగపడింది.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :— మెయిన్‌గా ఫుడ్ బేస్డ్ యిండస్ట్రీస్. నేను మనవి చేశాను. It is not as if they are merely registered. As you see from the information that I have, out of 970 units 763 units have gone into production in East Godavari. At Kakinada itself, Mr. C. V. K. Rao will be glad to know that 184 units have been registered and 165 units have gone into production.

శ్రీ సి. వి. కె. రావు :— నా పేరు చెబుతూ కాకినాడలో 8 యిచ్చారు. అదర్సు అన్నారు. దాని వల్ల ప్రయోజనం ఏమిటి? వివరాలు యిస్తారా? Is it fair to give merely the nember of units registered? Will the hon. Chief Minister look into other things like textiles, etc? What are the food product industries? The hon. Chief Minister has got to state all that

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :— కాటగరీస్ అన్నీ యిచ్చాము. ఇంకా ఏవో ఉంటే అదర్సు అని యిస్తాము. ఫైనాన్సు స్పీచ్‌లో ఎక్సపెండిచర్ యివ్వడంలో మిసిలేనియస్ అని ఉంటుంది. అట్లా.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :— డెవలప్‌మెంటు బోర్డులో జిల్లా ఫస్టు కమిటీలో ఎం. ఎల్ ఏలను యిన్వైటీలుగా వేశారు. అలా కాకుండా ఫుల్, ప్లెడ్జిడ్ మెంబర్సుగా ఎందుకు యిన్‌క్లూడ్ చేయకూడదు? state all that.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :— నంబర్ వన్ కమిటీ అయినా ఏ కమిటీ అయినా గాని There will be 2 or 3 M.L As. probably 2 or 3 panchayat samithi presidents and probablyone or two others selected by them; I do not know the composition. ఇప్పుడు ఇద్దరు ఉన్నటువంటి చోట 9 మంది చేసినారు. Now there can be association of M. L. As. and panchayat samithi presidents ఉండవచ్చునని ఉద్దేశ్యంతో చేయబడినది,

శ్రీ కె బుచ్చిరాయుడు :—ఎక్కువ చేస్తే ఏమి పోయింది?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :— ఒక్కొక్క దానిలో 25 మంది ఉంటారు. స్పెషల్ యిన్వైటీ గా ఉంటారు కదా. A member of the Legislative Assembly has got every right always at any time to represent either to the Development Board or to the Goverment or to anybody. An M. L. A, is a public representative and he has a sort of omnibus activity.

శ్రీ ఎన్. రాములు(సెక్కలి) :— శ్రీకాకుళంలో పెట్టిన 168 లోనూ ఎన్ని ప్రొడక్షను ప్రారంభించాయి ? ఎన్ని యూనిట్సుకి ప్రభుత్వం అప్పు మంజూరు చేసినది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నిరంజనరావుగారు అడిగిన ప్రశ్నకు చెప్పాను. ఇప్పుడు కాకినాడకు సంబంధించిన వివరాలు యిచ్చాను. కావాలంటే డిటెయిల్స్ యిస్తాను. అసిస్టెన్సు అంటే ప్రభుత్వానిది ఉండవచ్చు. ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ ఎయిడ్ టు యిండస్ట్రీస్ ఆక్ట్ క్రింద ఉండవచ్చు. అనేక రకాలుగా ఉండవచ్చు. అటువంటిది లేకుండా వ్యక్తిగతంగా పెట్టుకున్నది ఉండవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— డెవలప్‌మెంటు కమిటీ పాసు చేసినప్పటికి దానిలో ప్రాక్టికల్ డిఫికల్టీ ఉంది. ఖర్చు పెట్టడం వచ్చేసరికి ఫైనాన్స్ కమిటీ ఉంది. అందుచేత అడ్వయిజరీగా మిగిలిపోతుంది. అందుచేత సమన్వయం చేస్తారా ? లేక ప్రత్యేక కమిటీ వేస్తారా ?

Sri K· Brahmananda Reddy :— Obviously, it means that the Number One Committee will be subsidiary to the General Body of the Zilla Parishad·

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు ప్రాక్టికల్ డిఫికల్టీ చూడడం లేదు. ఫస్టు కమిటీ ప్రొపోజల్సు సలహా చెప్పడానికి అధికారం ఉందిగాని ఖర్చు పెట్టడం గురించి 7 వ కమిటీ హోల్డన్ చేస్తే జనరల్ బాడీకి వెళ్ళదు...

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఏదయినా వుంటే సార్టవుట్ చేద్దాము.

శ్రీ కె. మునుస్వామి :—పరిశ్రమలకు సంబంధించిన ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు సమితికి ఒకరు ఉండాలి. కాని నాలుగు సమితులకు, 5 సమితులకు ఒక ఆఫీసరును పెట్టడంవల్ల అందుబాటులో ఉండడంలేదు. సమితికి ఒక్కరిని వేయడానికి ఆలోచన ఉందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇది ముందు రోజులలో చూద్దాం. వర్కు లేదు, యింతమంది ఎందుకనే క్రిటిసిజం ఉండేది. సమితికి ఒక్క ఆఫీసరును పెట్టుకుంటే డబ్బు దండుగ అవుతుందనుకున్నాము. రెండింటికి మూడింటికి ఉన్న పరిస్థితినిబట్టి పెట్టుకోవడం జరిగింది. ఒకవేళ అదృష్టవశాత్తు డెవలప్ అయితే ఆ ప్రపోజల్ కూడా ఆలోచించడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ ఆర్. బచ్చిరామయ్య శ్రేష్టి (జగ్గయ్యపేట) :—జిల్లా పరిషత్తుకమిటీ రివ్యూ చేయడానికేగాని ఆమెండు చేయడానికి అధికారంలేదు. దాని విషయం ఆలోచిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—రివ్యూ అంటే అర్థం ఏమిటి? జరిగిందా లేదా చూసి సలహా చెప్పడానికి యివన్నీ ఉన్నాయికదా.

RE-SURVEY OF RAYALASEEMA

166—

* 297 (1884) Q.-Sri M. Munuswamy (Bangaripalem):—Will the hon. Minister for Revenue be pleased to state;

(a) whether there is any proposals of resurveying the Rayalaseema in the near future as the previous survey was done fifty years ago ; and

(b) if there is no such proposal why not the Government take up re-survey now ?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) :—(a) No Sir.

(b) In G.O.Ms. No. 804 Public, dated 26-4-1937 orders were issued in the composite State of Madras that re-settlement operations, should be stopped. As resurveys precede re-settlements and as re-settlements were stopped, no resurvey has been ordered. However if Government find it necessary for the resurvey, suitable action will be taken.

శ్రీ టి. సి. రాజన్ :—అధ్యక్షా, సెటిల్‌మెంటు 1916 లోనో ఎప్పుడో జరిగింది. తరువాత మరల జరగలేదు. అప్పుడు కొన్ని చెరువులుగా పేర్కొన్నవి ఇప్పుడు సాగులోకి వచ్చినవి. తరి శిస్తులు వసూలు చేస్తున్నారు. మొత్తము పైన రిసెటిల్‌మెంటు చేస్తేనేగాని న్యాయము జరుగదు. ప్రభుత్వము తీవ్రముగా ఆలోచన చేస్తుందా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇది చాలా ఖర్చుతో కూడిన పని. ఎక్కడైనా కొన్ని గ్రామాలలో, గ్రామములోని కొన్ని ప్రాంతాలలోగాని సర్వే చేస్తే బాగుంటుందేమో అనే విషయాన్ని డిపార్టుమెంటును పరిశీలన చేయుమని చెప్పవచ్చును. ఎక్కడైనా అలాంటి ఇస్యూలు వస్తే చెప్పవచ్చును.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, చాలా సంవత్సరాలక్రితము జరిగిన సర్వే సెటిల్‌మెంటువల్ల చాల అన్యాయాలు జరిగినవి. చక్కదిద్దలేము. మద్రాసు రాష్ట్రములో డి. యస్. ఒ. సర్వే అని పెట్టి ఇప్పుడున్న పరిస్థితుల ప్రకారము రేట్స్ నిర్ణయించారు. ఖర్చు అయినా సర్వే చాల అవసరము. ప్రభుత్వము ఆలోచన చేసి చేయించడము మంచిదేమో.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—లేదు. ఏదో నిదానము అయినంతమాత్రాన సర్వే నంబర్లు పెద్దవి కావు, చిన్నవి కావు.

శ్రీ బి. గంగ సుబ్బరామిరెడ్డి (కాళహస్తి) :— అధ్యక్షా, సర్వే చేసిన తరువాత రైతులనుంచి ప్రతిఫలము తీసుకొని వారి ప్లాన్సు వారికి ముట్టచెబుతారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—అది చేయవచ్చును. ఇదివరకు సర్వే చేసినట్లుగా గాని, ఈమధ్య ఎస్టేటు ఈనామ్సు సర్వే చేసినట్లుగాగాని వివరాలు కావాలంటే ప్రొసీజరు వుంటుంది. ఆ ప్రకారము వివరాలు యిచ్చేదానికి ప్రయత్నము చేస్తాము.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు) :—అధ్యక్షా, జమీందారీ ఏరియాస్‌లో టేకెన్ ఓవర్ అయినతరువాత సర్వే చేశారు. ఒకరి భూములు మరొకరి పేరుపైన వున్నవి. శిస్తులు కట్టడము చాల కష్టముగా వున్నది. రీ సర్వే చేయించాలని మెమొరాండం యిచ్చాము. రీ సర్వే చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— మొత్తము అంతా తప్పు అని కాదు. ఎక్కడ పొరబాటు జరిగినట్లు ప్రభుత్వము నోటీసుకు వస్తుందో అక్కడ ఏమి జరిగినదో చూసి సర్దుబాటు చేయడానికి ప్రయత్నము చేస్తాము.

శ్రీ కె. మునుస్వామి:— అధ్యక్షా! సర్వే చేయనందున చిత్తూరుజిల్లాలో సాగుకు లాయకీ అయిన భూములు ఫారెస్టులో కలిసిపోయినవి. ఖర్చు అయినా గాని లాభము ఎక్కువగా వుంటుంది. కొన్నివేల ఎకరాలు సాగులోకి రావడానికి అవకాశము వుంటుంది. దానిని అనుసరించి అయినా సర్వే మొదలు పెట్టడానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— విషయము ఏమిటో ఆలోచిస్తాను.

ఒక గౌరవ సభ్యుడు:— అధ్యక్షా! చిత్తూరు జిల్లాలో సర్వే చేయనందున రైతులకు, ప్రభుత్వానికి కూడ నష్టము వున్నది. అందువల్ల యోచన చేయాలని కోరుచున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— యోచన చేస్తాను.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :— అధ్యక్షా! రీసెటిల్‌మెంటు 1925-30 మధ్యలో జరిగింది. తరువాత లేదు. ఇప్పుడు స్టాంపు డ్యూటి పెరిగిపోయినది. పార్టిషన్ దస్తావేజు వ్రాసుకోవాలంటే ఇదివరకు శిస్తుకు 25 రెట్లమీద నూటికి రూపాయిన్నర చాలు. ఇప్పుడు భూమి విలువ మీద నూటికి రూపాయిన్నర అడుగుతున్నారు. సెటిల్‌మెంటు జరిగితే అది వుండదు. దాని దృష్ట్యా అయినా సెటిల్‌మెంటు చేయిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— సెటిల్‌మెంటు జరిగితే పన్నులు హెచ్చించే అవకాశాలు వున్నవి. కొన్ని పాయింట్సుపైన సెటిల్‌మెంటు జరుగుతుంది. ఆ కారణాలతో సెటిల్‌మెంటు జరుగకుండా నిలపాలని ఆందోళన జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన విషయము ప్రత్యేక ప్రశ్న వేస్తే జవాబు చెబుతాను.

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్షా! సెటిల్‌మెంటు సర్వే జమీందారీ ఏరియాస్‌లో 1956 లో జరిగింది. రైత్వారీ ఏరియాస్‌లో 40 సం.ల క్రితము చేశారు. జాయింటు పట్టాల విభజన కోసము సర్వే చేయిస్తున్నాము. రీసర్వే చేయడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది అంటున్నారు. కాని లెక్కలలో నమోదు చేయబడిన పేర్లు ఒక పేరుకు మరొక పేరు తారుమారు అయినవి. చాల బాధలకు గురి అవుతున్నారు. కొంత ఖర్చు అయినాగాని రీసర్వే చేసేదానికి పూనుకొనకపోతే రైతులకు చాల యిబ్బందులున్నవి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— రీసెటిల్‌మెంటు చేయవలసిన అవసరము లేదు. కొత్తగా చేసిన సర్వే సెటిల్‌మెంటులో ఎస్టేట్సు ఈనామ్సు గ్రామాలలో అక్కడక్కడ కొన్ని లోపాలు వున్నమాట నిజమే. ఎక్కడైనా నోటీసుకు వచ్చినవి చెబితే తప్పకుండా చక్కదిద్ది, సర్దుబాటు చేయడానికి ప్రయత్నము చేస్తాము.

శ్రీ టి. లక్ష్మారెడ్డి (ఘనాపూర్) :—అధ్యక్షా! తెలంగాణాలో రైతులు అక్కరలేదనప్పటికి సర్వే చేయిస్తూ వేలరూపాయలు రైతులపైన రుద్దుతున్నారు. అది మానుకోడానికి ప్రయత్న చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా। ఎప్పుడో 40, 50 సం.ల క్రితము తరాలను నిర్ణయించారు. కాలక్రమేణా తరాలు మార్పు చెందే అవకాశము వుంది. కొన్ని భూములు నాసి భూములు కావచ్చును. కొన్ని మెరుగు కావచ్చును. హెచ్చుడము, తగ్గడము రెండూ వుంటాయి. దానిదృష్ట్యా రీసెటిల్‌మెంటుకు పూనుకొంటారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ప్రభుత్వ ఆదాయమును దృష్టిలో పెట్టుకొనేటట్లుగా వుంటే సెటిల్‌మెంటు చేస్తే బాగానే వుంటుంది. సెటిల్‌మెంటు చేస్తే పన్నులు పెరుగుతాయనే ఉద్దేశ్యముతో 30, 40 సం.ల క్రితము పెద్ద నాయకులు పెద్ద అలజడి చేశారు. ఎక్కడైనా అవసరమను కొంటే చేసేదానికి నాకు అభ్యంతరము లేదు.

FAMINE RELIEF WORKS IN CHITTOOR DISTRICT

167—

* 211 (2513-A) Q.—Sri G. Sivaiah (Puttur) :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) what is the amount that was allotted to Puttur taluk in Chittoor district for famine rel'ef from the month of June, 1968 till this date;

(b) whether the Eastern taluks in Chittoor district are treated alike with the up-land taluks in Chittoor district;

(c) whether it is a fact that the District Administration intend to all.t funds for famine relief works on the basis of Revenue Divisions;

(d) whether it is a fact that Sarvasri G. Sivaiah, K. Gopal Naidu, K. Muniswamy, L. Ganga Subbarami Reddy and A. Easwara Reddy, M. L. As. presented a joint memorandum to the District Collector. Chittoor and also the Revenue Board Member in-charge of Famine work requestng them to spend the famine funds in the district wherever it is necessary and not basing on Revenue divisions;

(e) whether the Gove:nment is aware that many firkas in the eastern taluks in Chittoor district are very badly affected due to drought condition; and

(f) whether the concerned district officials and Revenue Boad Member incharge of Famine works visited the interior parts of Puttur Taluk and other taluks in eastern division; if not, the reasons there for?

Sri P. Thimma Reddy :—(a) Rs. 2,78,955 for the year 1968-69 i.e. from 1-4-1968 to 31-3-1969.

(b) Yes Sir.

(c) No Sir.

(d) No such Memorandum was received either by the Collector or by the Board of Revenue.

(e) It is a fact that the areas were affected by drought conditions in the year, 1968.

(f) The District Collector and the District Revenue Officer visited the affected taluks.

శ్రీ టి. సి. రాజన్ :— అధ్యక్షా! కరువుకు సంబంధించి మా చిత్తూరు జిల్లాకు చాల అనుభవము వున్నది. తరచుగా సెప్టెంబరు, అక్టోబరు వరకు వర్షాలు రావు. అప్పుడు పెద్ద ఆందోళన చేసిన తరువాత ఫామిన్ ఏరియా డిక్లేర్ చేసి కొంత సహాయము యిస్తామని చెప్పడము జరుగుతుంది. ఆ ఫండ్స్ జనవరికిగాని అందవు. నవంబరు, డిసెంబరు నెలలలో చినుకులు పడేటప్పటికి వర్క్సుని నిలిపివేయడము, ఫామిన్ వర్క్సు క్రింద తీసుకొన్న వర్క్సుకు కంట్రాక్టర్సుకు యివ్వవలసిన బిల్సు నిలిచిపోతాయి. ఇట్లా చిత్తూరు జిల్లాలో ఫామిన్ వర్క్సుక్రింద యివ్వవలసిన బిల్సు 5 లక్షల వరకు వున్నవి. అవి ఈమధ్య యిచ్చారు. పని పూర్తిగా జరగదు. అర్ధము, అర్ధము చేస్తారు. దానికి పే చేయడము జరుగుతుంది. అది ఎందుకు కొరగాకుండా పోవటము జరుగుతుంది. ఫామిన్ వర్క్సుకు అలాట్ చేసిన డబ్బు వర్షాలు వచ్చినా వర్క్సును కంటిన్యూ చేయాలని కోరుచున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఫామిన్ ఖర్చు అనేది కొంత కాలము కేంద్ర ప్రభుత్వ సహాయముతోను, కొంతకాలము మనము కేటాయించిన డబ్బుతోను వుంటుంది. ఫామిన్ వర్క్ జరిగి మధ్యలో నిలిచిపోతే నార్మల్ ఫండ్సుతో పూర్తి చేసేదానికి యోచన చేయవలసివుంటుంది.

శ్రీ యస్. వేమయ్య :—అధ్యక్షా! పుత్తూరు తాలూకాలో మొత్తము ఎన్ని ఫామిన్ వర్క్సు స్టార్ట్ చేశారు? 2 లక్షలు యిచ్చారు. స్టార్ట్ చేసిన వర్క్సు అన్నీ పూర్తిఅయినవా? స్పిల్ ఓవర్ వర్క్సు ఎన్ని వున్నవి? ఎంత మొత్తము అవసరమైనది? దానిని యివ్వదలచుకొన్నారా లేదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—వివరాలు లేవు. ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ బి. గంగాసుబ్బరామిరెడ్డి :—అధ్యక్షా! ఈ జిల్లాకు 2 లక్షల చిల్లర యిచ్చామని అన్నారు. ఏ తాలూకాకు ఎంత యిచ్చారు? లేక కొన్ని తాలూకాలకే రెస్ట్రిక్ట్ చేశారా? అన్ని తాలూకాలకు యూనిఫారమ్‌గా డిస్ట్రిబ్యూట్ చేశారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—నా దగ్గర పుత్తూరు తాలూకా వివరాలే వున్నవి.

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్షా! డి. కి జవాబు లేదు అన్నారు. ఇంత రిప్రజెంట్ చేసినప్పుడు రిప్రజెంటేషను రాలేదని అధికారులు అంటే ఏమి చేయాలో అర్థముకాలేదు. మంత్రిగారు ప్రత్యేకముగా పరిశీలన చేశారా? ఇంతమంది సభ్యులు సంతకాలుచేసి రిప్రజెంటేషను బోర్డు మెంబరుగారికి, కలెక్టరుగారికి యిచ్చాము. అంటే మంత్రిగారు లేదని అంటే ఏమి చెప్పుకోవాలి?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—నాకు యిచ్చిన జవాబు సభకు మనవి చేశాను. వారు దీనిలో సిగ్నేటరీ ఏమీ కాదు. పంపిన వారు ఫలానా తేదీన పంపాను, ఎందుకు ఈ మాదిరి జవాబు వచ్చినది అని వుంటే తప్పనిసరిగా పరిశీలన చేయిస్తాను.

Sri D. Venkatesam :—Is it a fact that they have purposely given the representation to the Board Member as well as the Collector since they wanted to ascertain the information ? What have the departmental people to say ? You must look to the fact that representation has been given by so many M. L. As. and you can give a vague answer like this·

Sri P. Timma Reddy :—They are responsible officers. ఏదయినా యిచ్చినట్లుగా గుర్తుంటే చెబితే బాగుంటుంది.

Mr. Speaker :—The question also is put by a responsible member. The question is put by Mr· Sivaiah and his question is, whether it is a fact that such and such a Memorandum by so and so has been presented to so and so. When the member himself says that he has presented it, there is no point in saying that no such memorandum was presented at all.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— శాంక్షను చేశాం అంటున్నారు. ఆ మొత్తం ఏ విధంగా ఏదవారికి డిస్ట్రిబ్యూట్ చేశారు.

(No answer)

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :— మంత్రిగారు జాయింటుగా అయిదారుగురు సభ్యులు మెమొరాండం యిస్తే అది రాలేదు అని ఆఫీసర్సు చెప్పిన విషయాలే దృష్టిలో పెట్టుకొని అవి నమ్ముతున్నారు. అసెంబ్లికి లైటుగా తీసుకుంటే మనం డెమక్రెటిక్ పజిలో ఉన్నామా లేదా అనేది చెప్పమని కోరుతున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ప్రశ్నలో వేసిన సభ్యులు ఈశ్వరరెడ్డిగారున్నారు. శివయ్యగారు లేరు. వెంకటేశంగారు ప్రశ్న వేసినప్పుడు వారు సిగ్నేటరి కాదని. ఎందుకంటె ఈశ్వరరెడ్డి గారు ప్రశ్న వేస్తే నేను విచారించడానికి అవకాశ ముంటుంది. ఆ ఉద్దేశమే గాని పంపినది చేరలేదనికాదు.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి) :—ఈ రిప్రజెంటేషను మినిస్టరు గారికి శక్రటరిగారికి ఇచ్చాము. దాని బోగట్టా శివయ్యగారికి చెప్పాము. తిరిగి శ్రద్ధ వహిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—నాదగ్గర ఇచ్చారనా ప్రశ్న ? కలెక్టరుకు బోర్డుకు.......

Mr. Speaker :—The question is whether a memorandum was presented by so and so, M. L. As. Sri Eswara Reddy is supposed to be one of the signatories.

శ్రీ కె. మునుస్వామి :—మేము కలక్టరుగారికి మినిస్టరుగారికి చీఫ్ మినిస్టరు గారికి ఇచ్చామండి. సుబ్బరామిరెడ్డిగారు నేను ఈశ్వరయ్య కలిసి యిచ్చామండి.

శ్రీ పి. తిమ్మారెడ్డి: - ప్రశ్నలో కలెక్టరుకు బోర్డుకు ఇచ్చామని. మంత్రికి ముఖ్యమంత్రికి కాదు.

శ్రీ కె. మునుస్వామి :— ముఖ్యమంత్రిగారికి మంత్రిగారికి కలెక్టరుకు బోర్డుకు యిచ్చామండి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—మంచిది. ప్రత్యేకంగా కలెక్టరును బోర్డును కనుక్కొంటాను.

శ్రీ ఆర్. మహానంద :—చాల సందర్భాలలో యం. యల్. ఏ. లు యిచ్చినవన్నీ కలెక్టరులు చేరలేదంటే ప్రయోజనమేమిటి? సామాన్య జనానికి న్యాయం జరగాలనే రోజులలో లక్షమందికి పైగా జనాభాకు ప్రతినిధులు వున్న వారు రిపోర్టుచేస్తే కాగితాలే అందలేదంటే అన్యాయం.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చూస్తామండి.

Sri D. Venkatesam :—Collectors are not responding to the correspondence of the M. L. As.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇది అందరకూ అవసరం ఉంటుంది. యీ పొద్దు మంత్రి రేపు అక్కడ కూర్చోవచ్చు. అందువలన శాసనసభ్యులు పంపించే రిప్రజెంటేషన్సుకు అక్నాలెడ్జిమెంట్ ఇవ్వాలని ఇన్‌స్ట్రక్షన్స్ పంపిస్తాము.

శ్రీ ఆర్. మహానంద :—ఇదొకటే కాదు. సామాన్యులతో సంబంధం వున్న రెవిన్యూ మంత్రిగారి డిపార్టుమెంటులోనే యిట్లాగ జరిగితే యింకేమైనా మోక్షముందా? గుడ్డా బట్టా లేని వారు కూడ ఆయనవద్దకుపోయి చెప్పుకునే అవకాశం కలిగిన ఆయన డిపార్టుమెంటులోనే కలెక్టర్లు దిక్కూదివాణంలేకుండా ఉంటే మేము ఏమి చెప్పాలి. కనీసం యిదయినా విచారణ చేయిస్తారా? It is not the only instant. Several hundreds of instances have taken place like this.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—పొరపాటు పడ్డారేమో చూస్తాను. ఇక మీదట శాసనసభ్యులు పంపించే మెమొరాండమ్సుకు అక్నాలెడ్జిమెంట్స్ పంపించి తరువాత దానిమీద తీసుకున్న చర్య జవాబుగా పంపించమని చెబుతాను.

Mr. Speaker :—I do not know what you want the Minister to do. He is saying "Now that it has been brought to my notice by

Several members that a Memorandum was presented not only to the Joint Collector, but the Collector, the Chief Minister etc., I will look into the matter."

Sri R. Rajagopala Reddy:—There is a petition submitted by a responsible member. It is a very important matter touching democratic spirit. We should not ignore such matters. What is the specific action which the Minister is proposing to take against the officers concerned who have supressed this information? చూస్తాం అంటే లాభం లేదు. When there is a clear case that the officers are trying to mislead; what is the definite action that the Govt. proposes to take?

Sri P. Thimma Reddy:—It is not a matter warranting any supression of information. After all, in this case of famine relief, Government has moved by itself and have taken all the care necessary and done all that they could. ఈ మెమోరాండం గురించి సప్రెస్ చేయడానికి అవకాశంలేదు. వారు చేరలేదని చెప్పారు. ఏపద్ధతిలో చెప్పినాకో దానికి కారణాలేమో కనుక్కుంటాను.

Sri G. Venkata Reddy:—Whenever you go to the Board to represent about drought conditions, you don't get a proper reply from the concerned officer. Simply the answer will be "All right; we shal see." That is the common reply we are getting from the Board Let the Minister take action for not giving proper replies to the hon members as well as for not giving proper replies in writing.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—చెప్పారు. దాని సంగతి చూస్తాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—నలుగురు యం. యల్. ఏ.లు కాగితం ఇచ్చామంటె మా దగ్గరలేదు మళ్లీ విచారిస్తామంటారు. ఇన్సల్టు మీద ఇంజరి ఎందుకుచేస్తారండి. అసెంబ్లి మెంబరు కాగితం ఇస్తే ఇది పోయింది మళ్లీ ఇంకొకటి ఇమ్మంటారు. ఇది అలవాటయిపోయింది. అసలు ఇచ్చిన కాగితం ఇవ్వలేదంటె ఏమి చెప్పాలి? పైగా ఆలోచిస్తామంటారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—తమకు సందర్భం తెలిసినట్లులేదు. మరొక కాగితం ఇవ్వండి విచారిస్తాం అనేదికాదు ఇది. ప్రశ్నచూచి ఉప ప్రశ్నవేస్తే బాగుంటుంది. జనరల్‌గా ప్రశ్నవేస్తే కాదు.

Sri Vavilala Gopalakrishnayya:—Don't insult us. Why do you add insult to injury? The question was whether it is a fact that so and so presented a joint memorandum to the District Collector. I say this is a matter for privilege issue. They sent a representation. కలెక్టర్ దగ్గరలేనే లేదని అంటారా? Dist. Collector దగ్గర Revenue Board దగ్గర లేదా? ఎవరిదగ్గర లేదా? అయితే privilege issueగా తీసుకోండి. మీరు లేదని అంటున్నారు. I am raising a question of privilege......

శ్రీ పి. తిమ్మారెడ్డి :— నేను అడిగిన జవాబుని వాళ్ళు ఇచ్చినారు. Memorandum చేరలేదు అన్నారుగదా ? చేరలేదని అనటం పొరపాటు. మీరు మరలా కనుక్కోవలసింది—చేరిందా లేదా ? అనేది ప్రశ్న. నేను కనుక్కొంటా నని అన్నాను. మరి మీరు యిచ్చే సలహా దీనికి సందర్భంగా కనబడదే ?

Mr. Speaker :—The question reads, whether a memorandum was presented. 'Presented' means, presented in person. Presenting a petition, they must have done so in person. Did they send it in person or by post ?

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—In person యిచ్చామండి. కాపీ వారికికూడా ఇచ్చాం. Memorandum ఇవ్వటం అయితే జరుగుతోందిగాని, దానికి సమాధానాలు రావటంలేదు.

Mr. Speaker :—The memorandum was presented in person to the Joint Collector. That is what he says. There is some confusion. Please look into it and take necessary action.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—Personal గానే ఇచ్చాం సార్.

Mr. Speaker :—Answer for all the other questions will be laid on the Table of the House, except Question No. 169.

PROMOTION OF DY. COLLECTORS

169—

*214 (2539) Q.— Sri Ch. Panduranga Rao (Kaikalur):— Will the hon. Minister for Revenue be pleased to state :

(a) how many Deputy Collectors were promoted to the Collectors' grade from 1-11-1956 ;

(i) From Telangana area.

(ii) From Andhra area.

(b) how many of those promoted to I.A.S. Grade have retired and how many are still working :

(i) in Telangana area.

(ii) in Andhra area.

(c) how many posts of selection grade Deputy Collectors were sanctioned and how many from each are holding these posts :

(i) in Telangana area

(ii) in Andhra area.

(d) the total bed strength of all the Hospitals started by Christian Missionaries in the State since last ten years ?

Sri P. Thimma Reddy :—(a) (b) (c) & (d) A statement is placed on the Table of the House.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

[L. A. Q. No. 2539 (*169)]

PROMOTION TO THE SENIOR TIME SCALE OF THE INDIAN ADMINISTRATIVE SERVICE

Since 1-11-1956, 79 Deputy Collectors (39 from the Andhra area and 40 from the Telangana area) have been promoted to the Senior Time Scale of the Indian Administrative Service in Andhra Pradesh. Of the above, 23 Officers belonging to the Andhra area and 6 Officers belonging to the Telangana area have since retired from the service. Thus the number of officers now in service is 50 consisting of 16 Officers of Andhra area and 34 Officers of Telangana area. Out of the 16 Officers from Andhra area as on 1-2-1970. 6 were serving in posts in Andhra area, 2, in posts in Telangana area, 8 in posts of non-regional character. Out of 34 officers belonging to the Telangana area as on 1-2-1970, 8 were serving in Telangana area, 2 were serving in Andhra area, 24 in posts of non-regional character.

SELECTION GRADE DEPUTY COLLECTORS

26 posts of Selection Grade Deputy Collectors have been sanctioned. This comprises 20 posts of Personal Assistants one in each of the 20 districts. 5 posts of Assistant Secretaries in the Board of Revenue and one post of Assistant Secretary in the Revenue Department of the Secretariat.

At present 32 Deputy Collectors are officiating in Selection Grade. Of this, 11 belong to the Andhra area and 21 to the Telangana area.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అధ్యక్షా, గౌ. సభ్యులందరికి మొట్టమొదటినుండి ఉన్న విషయాలు తెలుసు. నేను ఎక్కువగా చెప్పవలసిన పనిలేదు. మొట్టమొదటినుండి రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఇంత ఉన్నది-అని చెప్పినపుడు మనరాష్ట్రంలో ఏమీ ఆక్షేపణ రాలేదు. 1969 ఫిబ్రవరి మాసంలో చెప్పిన విషయము. దాని తర్వాత కారణాలలోనికి నేను పోను; పోవలసిన అవసరంలేదు. దానితర్వాత-ఇంత ఉన్నదని ఒక రోజున, ఇంత వున్నదని ఇంకో రోజున—ఇంత లేదని కొంతమంది—ఈ మాదిరిగా భేదాభిప్రాయాలు అగుపడినపుడు-ఇటువంటిదానిలో ప్రభుత్వం జోక్యం తీసుకోకుండా—ఒక వివాదమైన-విషయాన్ని లేవనెత్తినారు కాబట్టి ఇది ఏదైనా ఇండిపెండెంటు ఏజన్సీ చూస్తే అందరికీ బాగుంటుంది-అనే విషయం వచ్చింది. తర్వాత లలిత్ రావటం, ఒక రిపోర్టు ఇవ్వడం సంగతి

అందరికి తెలుసు. దానితర్వాత ఢిల్లీలో పార్లమెంటులో చర్చలు జరిగినవి. పార్లమెంటులో అపోజిషన్‌వారు ఇచ్చిన సూచనలు ఉన్నవి. అపోజిషన్ లీడర్ ఇచ్చిన సూచనలు వున్నవి. ప్రధానమంత్రిగారు వారి పార్టీతో, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ పార్టీతో సంప్రతించటం జరిగింది. ఇక్కడనుండి మమ్మల్ని కొంతమందిని పిలవటం జరిగింది. నన్ను పిలిచినారు. రామచంద్రారెడ్డిగారిని, రాజుగారిని, కొండాలక్ష్మణ్ బాపూజీ గారిని పిలిచినారు.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ:--నన్ను పిలవలేదు. మీరు ఏర్పడ్డారు. అందుకని నన్ను పిలవలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—నేను వద్దనలేదు. మీకు ఆ దురభిప్రాయం అనవసరంలేదు. ఎవరెవరిని పిలిచినారో రాజుగారికి బాగా జ్ఞాపకం. రాజుగారు అపుడు ఎవరెవరిని పిలవమన్నారో నాకు తెలియదు. అక్కడ వారు చర్చించటం జరిగింది. మా అభిప్రాయం తీసుకోవటం జరిగింది. దానితర్వాత 8 పాయింట్సు ఎనౌన్స్‌మెంట్ జరిగింది. ఆ 8 పాయింట్సు ప్రోగ్రామ్ క్రింద వాంఛూకమిటీ, భార్గవా కమిటీ, తెలంగాణా డెవలప్‌మెంటు కమిటీ వగైరా జరిగినవి. అప్పుడు ఎక్కడనుండి ఏమీ ప్రొటెస్ట్ రాలేదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—8 పాయింట్సు ప్రోగ్రామ్ పెట్టినప్పుడు నేను అపుడే అది ప్రాబ్లమ్ సాల్వ్ చేయదు అని రెయిజ్ చేశాను. నేను ప్రెస్‌లో కూడ చెప్పాను. వెంటనే దానిని రిజక్ట్ చేయడం జరిగింది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఇపుడు మీ ప్రక్కన ఉన్న రాజుగారు దానికి వెల్‌కం చెప్పినటువంటిది కూడ మీకు తెలుసు. ఇపుడు మనం రాజకీయాలలోనికి పోవద్దు. అపుడు అందరం అంగీకరించటం జరిగింది. ఏమీ భేధాభిప్రాయం లేదు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:—నా ప్రక్కన వున్న రాజగారు చెప్పినారని ముఖ్యమంత్రిగారు చెప్పినారు. మీ ప్రక్కన ఉన్న చొక్కారావు గారు ఏమి చెప్పినారు. అది కూడ సెలవిస్తే బాగుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—చొక్కారావుగారు ఏది చెప్పినా-రాజుగారు చెవిలో ఏది ఊదితే అది నాతో చెబుతూ ఉంటరు. శాసనసభలో కూడ—ఏదో ఇది శాసనసభయొక్క హక్కు కాదా-అనే దృష్టితో-దయతో-చూడలేదు. చాలా సంతోషకరమైన మాట. రాష్ట్రంలో ఒక సమస్య వచ్చింది. దీనికి ఏదైనా ఒక పరిష్కారమార్గం ఎవరు పెద్దలు చేసినా, ఏ స్థాయిలో చేసినా-అది దేశానికి క్షేమం, రాష్ట్రానికి క్షేమం అనే దృష్టితో యీ గౌ. సభ్యులు ఆలోచించినారు. దానికి నేను కృతజ్ఞుడను. ఆ టరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో ఏదో ఒక ఇనాక్యురేషన్‌గా ఉన్నటువంటి విషయం (అది పెద్ద చర్చనీయాంశం కూడ కాదు) రీజినల్ కమిటీ చైర్‌మన్‌గారు చెబితే అదికూడ మేము కన్‌సిడర్ చేస్తామని వారు చెప్పినారు. అంతకుతప్ప నేటివరకు దానిని గురించి వివాదం ఏమీలేదు. కాకపోతే-కొంతమంది శాసనసభ్యులు కానటువంటివారుచెప్పినటువంటి ఉపన్యాసాలు అక్కడక్కడ

వింటున్నాము వారు ఏమి చెప్పినా మేము ఒప్పుకొనేది లేదు. ఇది సర్ ప్లసెస్‌కు సంబంధించింది కాదు. రీజినల్ కమిటీకి సంబంధించింది కాదు. అన్యాయాలు, అక్రమాలు సరిదిద్దుకోవటమునకు సంబంధించినది కాదు. ఇది రాజకీయం అనేమాట ఉన్నది. అది వేరు విషయము. దానిని దీనికి జోడించటానికి వీలులేదు. ఢిల్లీలో మన పెద్దలు కేవలం ప్రభుత్వపార్టీ వారే కాదు; అన్ని పార్టీల వారు ఇచ్చిన సలహాలను అనుసరించి, మనతో సంప్రదించి చేసినటువంటి విషయమని మనవిచేస్తున్నాను. ఇవాళ నేను ఢిల్లీ వెడతున్నాను గనుక వారి రిపోర్టు- వారు ఎపాయింట్ చేసినటువంటిది కాబట్టి- వారి పర్మిషన్ తీసుకొని వెంటనే నేను అక్కడనుండి ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాను. అది ప్రింట్ చేయించమనికూడ చెబుతాను. ప్రింటుచేయించిన తర్వాత గౌ. సభ్యులకు భార్గవా కమిటీ రిపోర్టు అందించటానికి ప్రయత్నం చేస్తాను అని మనవిచేస్తున్నాను. అది ఎపుడు డిస్కస్ చెయ్యాలి ఏమి చేయాలన్నది అధ్యక్షా, అది మీరు ఆలోచించవచ్చును.

శ్రీ కొండా లక్ష్మన్ బాపూజీ :—రీజినల్ కమిటీ చైర్మన్ ఏమి రిప్రజెంట్ చేసినారు, వారి కరస్పాండెన్స్ కూడ మాకు అంద జేయాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది రీజినల్ కమిటీ చైర్మన్‌గారు చూడాలి. ఏది ఇవ్వటానికి తగునో అది ఇవ్వటానికి మాకు ఏమీ ఆక్షేపణ లేదు. అధ్యక్షా, తమరు గౌ. సభ్యులతో మాట్లాడండి. మీరు ఎపుడు చర్చించమంటే అపుడు తప్పకుండా చర్చ చేయవచ్చును. అందుకు నేను ఏమీ ఆక్షేపణ తెలిపేవాడిని కాను.

శ్రీ జి. లచ్చన్న :—ప్రభుత్వమే మోషన్ తీసుకువచ్చే అవకాశం ఉన్నదా? లేదా ?

Mr. Speaker :— That is what I want to ask. After copies of the Bhargava Committee Report are communicated to members, should not the members have an opportunity for discussion? You have no objection for discussion. In that case, after the copies of the report are communicated to the members, in consultation with the leaders, I shall decide how it should be done.

Sri V. B. Raju :— The House has already asked the Regional Committee to give its recommendations, the Government also has asked the Regional Committee to give their recommendations. Similarly the Lalit Kumar report and the recommendations of the Regional Committee on it are there. All those things can be made available to the Members....

Mr. Speaker :—Has the Government got any objection to give copies of Kumar Lalit's Report ?

Sri K. Brahmananda Reddy : That is already given.

Sri V.B. Raju : —What the Regional Committee has said in the shape of a resolution in respect of Lalit Committee s Report, we want. Similarly on Bhargava Committee's Report also,

Sri K. Brahmananda Reddy : So far as I am concerned, whatever is in my hands and which can be put before the House, I have no objection. So far as the Regional Committee is concerned, I do not know.

Sri V. B. Raju : Hon. Speaker can order that the Regional Committee

Mr. Speaker :—I cannot order.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— రిప్రజెంటేషన్స్ ఎగెనెస్ట్‌గా వచ్చినవి, ఫర్‌గా వచ్చినవి— అవన్నీ ఇవ్వటం కష్టము. రీజినల్ కమిటీవారి రిపోర్టు హౌస్‌లో ఇచ్చారు.

శ్రీ వి. బి. రాజు :— భార్గవా కమిటీ రికమెండేషన్స్, రీజినల్ కమిటీ ఒపీనియన్ కూడ సేకరించి ఇవ్వాలని మనవి చేస్తున్నాను

శ్రీ టి. పురుషోత్తమరావు :— భార్గవకమిటీని వేయటం గురించి ఇపుడు సెంట్రల్ గవర్నమెంట్ తీసుకొన్నటువంటి డెసిషన్స్ గురించి— సెంట్రల్ గవర్నమెంట్ రాష్ట్రప్రభుత్వాన్ని ఏమైనా సలహాలు అడిగారా? అడిగితే రాష్ట్రప్రభుత్వం ఏమి సలహాలు ఇచ్చారు? ఆ సందర్భంలో రీజినల్ కమిటీని ఏమైనా అడిగారా? దానిని గురించి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పలేదు.

Mr. Speaker :—Whatever you want to tell, you tell Mr. N. Ramachandra Reddy. I will see.

శ్రీ టి. పురుషోత్తమరావు :— ప్రెస్‌లో చూశాము కేంద్రప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొన్నది. భార్గవ కమిటీని అప్పాయింట్ చేసిన విషయంలో కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాన్ని సలహా అడిగిందా?

Mr. Speaker :—A discussion is going to be allowed in the House. When it is taken up for discussion, whatever you want to say, you say. Before discussion is allowed, whatever material you want, whatever records you want, such of those records which can be made available to the members—copies will be communicated to the members.

శ్రీ టి. పురుషోత్తమరావు :— నేను దాని మెరిట్స్‌లోకి మాట్లాడటం లేదు. చర్చలలోకి దిగడం లేదు. ఒకే ఒక ప్రశ్న. ఈ నాడు తీసుకొన్న నిర్ణయాల గురించి. ఆ నిర్ణయాలు తీసుకొనే సందర్భంలో, భార్గవా కమిటీని అప్పాయింట్‌మెంట్‌ను గురించి రాష్ట్రప్రభుత్వాన్ని సలహా అడిగారా? మీరు ఏమైనా సలహా యిచ్చారా? రీజినల్ కమిటీని సలహా అడిగారా?

Mr. Speaker:—All those things can be raised during discussion. Now, there are two call attention notices.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : ADEQUATE NUMBER OF JUNIOR COLLEGES IN SECUNDERABAD.

శ్రీ కె. ఎస్. నారాయణ (సికింద్రాబాద్) :—అధ్యక్షా, సికింద్రాబాద్‌లో జూనియర్ కాలేజెస్ సమస్య మమ్మల్నందరిని ముఖ్యంగా విద్యార్థులను, పేరెంట్సును చాల బాధపెడుతున్నది. ఇప్పటివరకు ఒక్క రైల్వే స్కూలును జూనియర్ కాలేజిగా మారుస్తున్నాము, అప్‌గ్రేడ్ చేస్తున్నాము అనే మాట తప్ప యితర వేరే కాలేజీలు అక్కడ స్టార్ట్ చేస్తున్నట్లుగా ప్రభుత్వంవారు తెలవు యివ్వలేదు. 20 వ తేది లాస్ట్ డె ఫర్ అడ్మిషన్స్ టు జూనియర్ కాలేజెస్ అని ఉన్నది. ఇవ్వాళ 19 వ తారీఖు. ఇంతవరకు సికింద్రాబాద్‌లో ఏ స్కూల్స్ జూనియర్ కాలేజెస్‌గా అప్‌గ్రేడ్ అవుతాయి, ఏవి కావు అనే విషయం విద్యార్థులకు ఎవరికి తెలియక ఈ స్టూడెంట్స్, పేరెంట్స్ కాగితాలు సర్టిఫికెట్స్ పట్టుకొని స్కూలునుంచి స్కూలుకు తిరుగుతున్నటువంటి పరిస్థితి కనబడుతున్నది. యీ పరిస్థితికి కారణం ఏమిటి? అన్ని ప్రదేశాలలో. హైదరాబాద్‌లో కూడ అన్ని కాలేజెస్‌కు యిచ్చినప్పుడు సికింద్రాబాద్‌లో ఎందుకు జరగలేదు? కొన్ని గవర్నమెంటు స్కూల్సును, హై స్కూల్సును అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు అని వింటున్నాము. అక్కడ ఏ హైస్కూల్సును అయితే యిప్పుడు వారు అనుకొంటున్నారో అక్కడ హైస్కూల్ నడపడానికే స్థలంలేదు. ప్రైమరీ స్కూల్సుగా ఉన్నటువంటివి. వాటిలో కొన్ని షెడ్స్ పేరెంట్స్ కమిటివారు వేశారు. అక్కడ కాలేజీలను ఎట్లా నడిపిస్తారు? దానికి కావలసిన అకామడేషన్ లేదు, ఎక్విప్‌మెంట్ లేదు, లాబరేటరీస్ లేవు, టీచింగ్ స్టాఫ్ ఫెసిలిటీస్‌కూడ లేనటువంటి పరిస్థితి. అక్కడ కొన్నిచోట్ల షెడ్స్‌లో స్కూల్స్ నడుస్తూవుంటే జూనియర్ కాలేజిని అక్కడ ఏ విధంగా స్టార్ట్ చేస్తారు, ఏ విధంగా నడిపిస్తారు అనేది యున్నది. సికింద్రాబాద్‌లో ప్రైవేట్ స్కూల్సు చాల ఉన్నాయి. బాగా ఎఫిషియంట్‌గా నడుస్తున్నటువంటివి. చాలా అకామడేషన్ వుండి, అన్ని ఫెసిలిటీస్ వుండి, నడుస్తున్నటువంటి స్కూల్స్ కొన్ని వున్నాయి. మహబూబ్ కాలేజ, వెస్లి హైస్కూల్, సెంట్ మేరీస్, యితరత్రా స్కూల్స్ ఉన్నాయి. వీటన్నిటిలో మంచి అకామిడేషన్ ఉన్నది. బాగా నడుస్తున్నటువంటి ప్రైవేట్ స్కూల్స్‌లో జూనియర్ కాలేజెస్ ఎందుకు స్థాపన జరగడంలేదు. వారు ఎందుకు ఒప్పుకోవడం లేదు? ప్రభుత్వంవారు కొన్ని కండిషన్స్ పెట్టినారు. ఈ సమస్య అట్లాగే ఉండిపోయింది. అవకాశం ఉన్నచోట ఫెసిలిటీస్ ఉన్నచోట కాలేజి పెట్టడం లేదు. ఏమి లేనిచోట ప్రైమరీ స్కూల్స్ పెట్టుకోవలసిన స్థలాలలో కాలేజిలు పెడతామంటున్నారు. ఆ ప్రైమరీ సెక్షన్స్ ఏమి అవుతాయి? హైస్కూలు సెక్షన్సు ఏమవుతాయి. ఎట్లా నడుపుతారు? ఎక్కడ కూర్చుంటారు. వారికి ఎక్విప్‌మెంట్ ఏమిటి? చాల పెక్యులియర్ సిట్యుయేషన్ డెవలప్ అయింది. అందుకోసం యాంగ్జయిటితో నేను ఈ విషయాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకువస్తున్నాను. ప్రభుత్వంవారు ఒక గ్రాంటుకూడ యివ్వము, 5 సంవత్సరములవరకు మీరు నడపండి అని కొంత మంది స్కూల్స్‌ను అడిగారట. సుమారు 20, 25 రూపాయలు మాకు ప్రతి సంవత్సరానికి ఖర్చు అవుతుంది. ఈ 5 సంవత్సరాలు మేము ఎక్కడ

నుంచి తీసుకొని వచ్చేది. మా దగ్గర ఇంతో అంతో రిజర్వ్ ఫండ్ ఉంటే యీ సంవత్సరం ఈ యాజిటేషన్‌లో పిల్లలు రాలేదు, స్కూల్ ఫీజు వసూలు కాక పోవడంవల్ల ఖర్చుపెట్టుకొన్నాము. మా దగ్గర డబ్బులేదు. ప్రభుత్వంవారు మేము ఏమి చేయము మీరే చేయాలి, 5 సంవత్సరములు గ్యారంటీకూడ ఇవ్వమని అడుగుతున్నారు. ఆ స్కూల్స్ అవుట్ సైడ్ ది గ్రాంట్ వారు అక్ట్ అయి వున్నారు. ప్రభుత్వంనుంచి గ్రాంటు తీసుకోవడంలేదు. 70 పర్సెంట్ ముల్టిపర్పస్ వాళ్లకు యిస్తున్నారు. అదికూడ ప్రభుత్వం యివ్వడానికి ప్రభుత్వం సిద్ధం కాకపోవడంచేత ఎయిడెడ్ స్కూల్స్‌వారు ముందుకు రావడంలేదు. అది నిజమేనా? ఉర్దు మీడియమ్ క్లాస్ లేవని నిన్న సికింద్రాబాద్‌లో స్టూడెంట్స్ అంతా ప్రొసేషన్ తీయడం జరిగింది మేయర్, డిప్యూటి మేయర్‌ను, మా అందరిని కలిసి ఉర్దు మీడియమ్ క్లాసెస్ లేవు అని చెప్పడం జరిగింది. అది ఏదైనా యేర్పాటు చేస్తున్నారా? జూనియర్ కాలేజి అడ్మిషన్‌కోసం విద్యార్థులు ఎంతమంది యున్నారు? అన్ని ఏర్పాట్లు చేస్తున్నారా? మాకు ఏ పరిస్థితికూడా తెలియకుండా అగమ్యగోచరంగా యున్నది అందుకోసం కాల్ అటెన్షన్ మోషన్ తీసుకునచ్చాను. ఇప్పుడు ఈ స్కూల్‌లో ఫర్నిచర్ పెట్టి, బిల్డింగ్స్ కట్టి లాబరేటరీస్ పెట్టి ఇవన్నీ లెక్కచూస్తే మీకు ఎక్కువ డబ్బు ఖర్చు అవుతుంది యిప్పుడు ఉన్నటువంటి ప్రైవేట్ మానేజిమెంట్స్, ఎయిడెడ్ స్కూల్స్, అన్ ఎయిడెడ్ స్కూల్స్ వాటికి ఏదైనా మీరు గ్రాంట్ యిస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫెసిలిటీస్‌తో కాలేజిలు నడుపుకొనే అవకాశం ఉన్నప్పుడు అది ఆలోచించకుండా ప్రైమరీ స్కూల్స్ మాదిరిగా ఉన్నటువంటి స్కూల్స్‌లో ఈ కాలేజిలు పెడతామని ఆలోచనచేసి ఏమి చేస్తారో, ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తుందో మనవి చేయాలని కోరుతున్నాను. We are all very much anxious and very much concerned about this. మున్నటివరకు వాటర్ ప్రాబ్లెమ్ యున్నది. మా దురదృష్టం ఏమిటో? ఒక కెలామిటి తరువాత ఒక కెలామిటి వస్తున్నది. వాటర్ లేకుండా బాధ పడ్డాము. తరువాత రేషనింగు తీసివేస్తున్నామంటే ప్రజలకు తక్కువ ధరలో బియ్యం దొరికే అవకాశం లేదని బాధపడుతుంటే యిప్పుడు కాలేజీలు లేవనేటటువంటి బాధ మాకు పట్టుకొన్నది. మినిష్టర్‌గారుఉంటే అన్నీ క్లారిఫై చేసేవారు. చాల బాగా ఉండేది. వారు లేరు. ఈ యినఫర్మేషన్ అంతా వాసుదేవరావుగారు దగ్గర ఉన్నదో లేదో, వారు దయచేసి అన్ని విషయాలు చెప్పాలని కోరుతున్నాను. డేట్ ఎక్స్టెండ్ చేయడం గురించికూడ వారు మనవి చేయాలి. రేపు లాస్ట్ డేట్, అని పెట్టినారు. డేట్ ఎక్స్టెండ్ చేస్తున్నారా లేదా, అదికూడ చెప్పాలి.

Sri A. Vasudeva Rao (The Minister for Information) :—Sir, with your permission, on behalf of the hon. Minister for Education, I make the following statement :

"The following schools in the city have been upgraded to junior colleges during 1969-70 :

	Name of the School	Date of the order issued.	Medium of instruction permitted in the junior College.
1.	Zilla Parishad Higher Secondary School, Bolarum	10-2-70	Telugu
2.	Government High School for Boys, Sardar Patel Road, Secunderabad.	13-2-70	Telugu& English
3.	Government High School for Boys, Nallagutta, Secunderabad.	13-2-70	Telugu&English
4.	Government High School for Boys, Hill Street, Secunderabad.	13-2-70	Telugu&English

ఉర్దులో కూడ పాఠ్యభాగాలు పెట్టాలనే అభిప్రాయం వచ్చినతరువాత ఈ స్కూలులో ఉర్దు క్లాసెస్ కూడ ఓపెన్ చేయడానికి నిర్ణయం తీసుకొన్నారు. ఆర్డర్సు ఇష్యూ చేస్తారు.

	Name of the School	Date of the order issued.	Medium of instruction permitted in the junior College.
5.	Government High School for Boys, Lalapet, Secunderabad	13-2-70	Telugu
6.	Government High School for Girls, Nallagutta, Secunderabad.	13-2-70	Telugu&English
7.	St. John's Higher Secondary School for Girls. Marredapalli, Secunderabad.	13-2-70	Telugu&English

NON-GOVERNMENT

Railway Boys Higher Secondary School, Lalaguda, Secunderabad.	17-1-70	English & Telugu

These junior colleges are sufficient to meet the demand for admission of students in junior intermediate classes in Secunderabad in different media. Soon after the publication of results of H. S. C. Examination on 13-1-70, action has been taken to correspond with the provide managements of institutions and also with the headmasters of government schools, since private institutions did not come forward to upgrade themselves. As per rules, orders are issued converting these schools into junior colleges. The last date for receipt of applications for admission is on 20-2-19.0. There is no avoidable delay in starting colleges and the number of junior colleges started is quite adequate.

అవ్వటూ, వారు రేపు లాస్ట్ డేట్, అప్లికేషన్స్ పెట్టుకోవడానికి అన్నారు. ఆ విషయం నేను విద్యాశాఖామంత్రిగారికి కన్వే చేస్తాను. అది సభ్యులకి యిన్ఫార్మ్ అయ్యేట్లు చూస్తాను.

శ్రీ కె. యస్. నారాయణ :—వారు స్కూల్సు పేర్లు చదివారు—ఆర్డర్సు యిచ్చామని. తరువాత ఫైనల్ ఆర్డర్సు యిస్తామని ఫైనల్ ఆర్డర్సు యిచ్చినట్లుగా ఎవరికి తెలుసు? మనమూడు సంవత్సరాలు గవర్నమెంట్ ఆర్డర్ అయితే అది వారికి అందిందో, లేదో, నాకు తెలియదు. ఏవరకు—యిచ్చి అప్ గ్రేడ్ అవుతున్నట్లుగా ఎవరికీ తెలియదు, విద్యార్థులకు తెలియదు, వారు ఎక్కడికి వెళ్ళి అప్లికేషన్ యివ్వాలి, ఏ స్కూల్సు అప్ గ్రేడ్ అయినాయో వారికి తెలియదు. అంతా కన్ఫ్యూజన్ వుంది. రెండవది—గవర్నమెంటు స్కూల్సులోకంటే యీనాడు ప్రైవేట్ స్కూల్సులోనే అన్ని ఏర్పాట్లూ ఫెసిలిటీస్ చక్కగా వున్నాయి. అప్ గ్రేడ్ అయిన స్కూల్సులో ఎకామొడెషన్ లేదు; ఫెసిలిటీస్ లేవు; అక్కడ అప్ గ్రేడ్ చేయడానికి యిచ్చే డబ్బు యీ ప్రైవేటు స్కూల్సుకు గనుక యిచ్చినట్లయితే, విద్యార్థులకు చాలా సౌకర్యవంతంగా వుంటుంది. వారికి అవసరమైన ఫెసిలిటీస్ అన్నీ వున్నాయి; ఎకామొడేషన్ వున్నది. ఇప్పుడు గవర్నమెంటు లక్షలకొలది ఖర్చుపెట్టి బిల్డింగ్సు కట్టే పరిస్థితి లేదు కాబట్టి, ఎక్విప్ మెంటు, యితర ఫెసిలిటీస్ అన్నీ ప్రైవేట్ స్కూల్సులో వున్నాయి కాబట్టి, ఆ పెట్టే ఖర్చు వీరికే యిస్తే, చాలా బాగుంటుంది. అందువలన ప్రైవేట్ మేనేజ్ మెంటువారినే పర్సుయేడ్ చేసి కాలేజెస్ను అందరికీ సౌకర్యవంతంగా ఏర్పాటు అయ్యేట్లు చూస్తారా?

శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్ నగర్) :—ప్రైవేట్ యిన్స్టిట్యూషన్స్ అప్ గ్రేడ్ చేసి జూనియర్ కాలేజెస్ ఏర్పాటుచేసే విషయంలో యిదివరకే ప్రభుత్వం కొన్ని నిబంధనలను రూపొందించింది. ఆ పర్ వ్యూలో వారు ముందుకువస్తే అభ్యంతరం వుండదు, కాని యిప్పుడు గౌరవ సభ్యులు ఒక కొత్త సూచన చేస్తున్నారు. మంత్రిగారికి వారిచ్చిన సూచనను నేను కన్వే చేస్తాను. డేట్ విషయంకూడా వారికి కన్వే చేసి, గౌరవ సభ్యులకు తెలియపరిచే ఏర్పాటు చేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :—ప్రైవేట్ ఇన్స్టిట్యూషన్స్ వారు ముందుకు వస్తారా? అంటున్నారు. అంటే, ప్రభుత్వం వారిని అడిగినదా? ఇప్పుడు కె. యస్. నారాయణగారు చెప్పినట్లుగా, గవర్నమెంటు స్కూల్సులో పిల్లలు కూర్చోవడానికి ఫర్నిచర్ కూడా లేదు. టీచర్సుకు చైర్స్ లేవు. చాపలమీద కూర్చుంటున్నారు. ఇటువంటి స్కూల్సును సెలెక్టు చేయడంకంటే ప్రైవేట్ స్కూల్సును అప్పచెప్పడమే మంచిది. వారిని ఆ విషయంలో కన్సల్ట్ చేయడం అవసరం. రెండవది యీ టైమ్ కూడా ఎక్స్టెండ్ చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎ. వాసుదేవరావు :—నా స్టేట్ మెంట్‌లో చెప్పాను. ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌తో కరెస్పాండ్ చేయడం జరిగింది.

శ్రీ కె. యస్. నారాయణ :—కండిషన్స్ స్పెసిఫై చేశామన్నారు. నాకు తెలిసినంతవరకూ అటువంటివేమీ లేవు. అయిదు సంవత్సరాలుగా గ్రాంటు యివ్వము, మీరే నడిపించుకోవాలి అన్నారు : అందువలన వారు హెజిటేట్ చేశారు. ఈశ్వరీబాయ్‌గారు చెప్పినట్లుగా అక్కడ వారికి కూర్చోవడానికి ఎకామొడేషన్ లేదు, ఫర్నిచర్ లేదు ; ఫెసిలిటీస్ ఏవీ లేవు. ఇటువంటి స్కూల్సును అప్‌గ్రేడ్ చేసేటపుడు ప్రైవేట్ మేనేజ్‌మెంటు వారికే ఆ డబ్బు యిచ్చినట్లయితే బాగుంటుంది. విద్యార్థులకు కూడా అవసరమైన సౌకర్యాలన్నీ, ఎక్విప్‌మెంట్ అంతా అక్కడ వున్నది ఏమాత్రం అవకాశమున్నా యీ విషయాన్ని ఆలోచించాలి. విద్యాశాఖమంత్రిగారు గనుక వుంటే సమాధానం చెప్పేవారు. లేకపోతే పిల్లలు చాలా యిబ్బంది పడవలసి వస్తుంది ; అందువలన తప్పకుండా ప్రయత్నం చేయాలి ; ప్రైవేట్ యిన్‌స్టిట్యూషన్స్‌ను పర్సూయేడ్ చేసి. అవసరమైతే అదనంగా గ్రాంటుకూడా యిచ్చి, చేయాలని నేను ప్రత్యేకంగా మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను

శ్రీ ఎ. వాసుదేవరావు :—స్టేట్ లెవెల్‌లో, దీనికి సంబంధించి, ఒక పాలసీ, డెసిషన్ తీసుకున్నారు. కేవలం సికిందరాబాద్, హైదరాబాద్, ప్రైవేట్ మేనేజ్‌మెంటు అని కాదు. వారు చెప్పిన అభిప్రాయం, యిప్పుడు ప్రభుత్వం ఆలోచించడానికి, ఎంతవరకు అవకాశముంటుందో చెప్పలేను. అది యిప్పుడు ఆలోచించడానికి ఎంతవరకూ సబబుగా వుంటుందో చెప్పలేను. Any way I will communicate the feelings of the hon. member to the concerned Minister.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) — سکندرآباد میں ایک بھی جونیر کالج قائم نہیں ھوا اور آپ کہرھے ھیں کہ ڈسیشن لیا جائیگا - آپکے فیصلہ کرنے تک کالج میں شرکت کی تاریخ ھو جائیگی - کم از کم اخبار میں اعلان کیا جائے تو لوگوں کو سہولت ھوگی -

శ్రీ కె. యస్. నారాయణ: —ఉర్దూమీడియమ్‌స్కూల్సు విషయమై కూడా నిర్ణయం తీసుకున్నామన్నారు. రేపు ఆఖరిరోజు ఎప్పుడుచేస్తారు ?

Sri A. Vasudeva Rao: —Action will be taken soon, Sir.

re: —REPAIR TO PATACHERU PAMARUM VILLAGE, KANIGIRI TALUK.

శ్రీ పి. వెంకటరెడ్డి (కనిగిరి):— అధ్యక్షా, యీ పామూరు పాతచెరువు చాలా పురాతనమైనది. నమ్మకంగా ప్రతిసంవత్సరం నాలుగువందల ఎకరాలు దానిక్రిందపండేవి. ఇలాంటిదానికి 65లో వర్షాలు ఎక్కువగావచ్చి, గండిపడింది, తరువాత, పూడ్పించి రిపేర్ చేశారు. 66లో మళ్ళీతెగిపోయింది. ఆసైట్, అక్కడి పరిస్థితి, సూటబిలిటీ అంతా యిన్వెస్టిగేట్ చేసి దాదాపు రెండు సంవత్సరాలు గడిపారు. 68లో ముఖ్యమంత్రిగారు, ఇర్రిగేషన్ శాఖామాత్యులు సిద్దారెడ్డిగారు స్వయంగా గండిచూశారు. పామూరు గ్రామంలో జరిగిన బహిరంగసభలో రైతులకు ఎస్యూరెన్స్ యిచ్చారు. తప్పనిసరిగా వెంటనే రిపేర్ చేస్తాం. యికముందు యిట్లు జరగకుండాచూస్తాం అన్నారు. ప్రజలంతా నమ్మకంతోవున్నారు, ఎస్టిమేట్స్ వేయడం, చీఫ్ ఇంజనీయరుగారు చూడడం, డిపార్టుమెంటల్ డిలే, ఎస్టిమేట్స్ అప్రూవ్ చేసి, శాంక్షనుఅయి, టెండర్స్ ఫైనలైజుచేసి, కంట్రాక్టర్స్ను నిర్ణయించి.... చివరకు ఫామిన్ గ్రాంటులేదు కాబట్టి ఏమీచేయడానికి వీలులేదు అని కలెక్టరు అక్కడ నిర్ణయించడం జరిగింది. తరువాత, యిక్కడ, వీరు, మేము టెండర్స్ కాన్సిల్ చేస్తాం అంటున్నారు, నాలుగుసంవత్సరాలనుంచి అక్కడపంటలులేవు. ప్రజలు కూలీ నాలీ చేసుకుని, అదీలేక వలసపోతున్నారు. యమయాతనలు పడుతున్నారు. నాలుగుసంవత్సరాలనుంచి పంటలు లేకపోతే, అక్కడి పరిస్థితులు ఏవిధంగా వుంటాయో ఒక్కసారి మీరే ఆలోచించండి. కొత్త చెరువులు కట్టడానికి, సగం సగం నిర్మించినవాటినిగూర్చి ఆలోచించడం విషయంవలె దీనిని వాటితో ముడిపెట్టి ఆలోచించకుండా, డబ్బులేదనే సమాధానం చెప్పకుండా సంవత్సరానికి రెండుపంటలు పండించే యీచెరువు, నాలుగుసంవత్సరాలుగా రిపేర్ లేకవుండడంచే, అక్కడరైతులు పడుతున్న ఇబ్బందులను,ధుర్భర పరిస్థితులను దృష్టిలోకి తీసుకుని ఆలోచించాలి, వెంటవే దీనిని రిపేర్ చేస్తేతప్ప అక్కడ ప్రజలలో ఆందోళనతగదు. పరిస్థితులు చాలా దుర్భరంగా వున్నాయి బ్రతకలేకపోతున్నారు వలసవెళ్ళిపోతున్నారు, యీ విషయానికి టాప్ ప్రయారిటీయిచ్చి డబ్బులేదని చెప్పకుండా యీసమ్మర్లో వీనినిచేస్తే, రేపు జూన్, జూలైలో పంటకు వుపయోగపడడానికి అవకాశంవుంటుంది. దీనివలన, అక్కడి కరువుపరిస్థితుల కొంత మెరుగుపడడానికి అవకాశముంటుంది. దయచేసి మంత్రిగారిని వెంటనే యాక్షన్ తీసుకోవలసినదిగా, వెంటనే రిపేర్ చేయించవలసినదిగా మీద్వారా వారిని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

Sri V. Purushotham Reddy(The Minister for Minor Irrigation):- Sir, tenders for closing the breach of the old tank at Pamuru village

in Kanigiri taluk of Ongole district have been settled and an agreement was completed with the contractor and the work will be taken up for execution. For want of funds the work could not be taken up earlier.

శ్రీ పి. వెంకటరెడ్డి :—అధ్యక్షా, నేను అనుకున్నట్లుగానే మంత్రిగారు చెప్పారు 'ఫర్ వాంట్ ఆఫ్ ఫండ్స్' అంటున్నారు. కొత్త చెరువులు, సగం చేసిన చెరువులతో దీనినీ ముడిపెట్టకుండా టాప్ ప్రయారిటీ యిచ్చి, డబ్బులేదనే సమాధానం చెప్పకుండా, వెంటనే చెయ్యవలసిన అవసరం యిక్కడ వున్నది. నాలుగు సంవత్సరాలనుంచీ అక్కడ పంటలు లేవు. సంవత్సరానికి రెండు పంటలు పండించే సోర్సు యిది. అత్యవసరమైన విషయం. ఇటువంటి విషయంలో లలో డబ్బు లేదనడం అన్యాయం. వెంటనే చేస్తామని మంత్రిగారు హామీ యిస్తారా, లేదా? అని అడుగుతున్నాను.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—మొదట తీసుకోలేకపోవడానికిగల కారణం చెప్పాను. వెంటనే చేయడానికి అన్నీ సెటిల్ చేయడం జరిగింది. పని ప్రారంభమవుతుంది.

BUSINESS OF THE HOUSE

శ్రీమతి జె ఈశ్వరీబాయ్ :—అధ్యక్షా, 16వ తారీఖున నేను ఈ సిటీలో జరిగిన డబుల్ మర్డర్—తల్లీ, బిడ్డను ముక్కలు చేసివేసిన—విషయాన్ని అధ్యక్షులవారి దృష్టికి తీసుకువచ్చాను. ఆ విషయమై ఒక స్టేట్‌మెంట్ చేయవలసినదిగా హోమ్ మినిస్టర్‌గారిని అడిగారు. ఇవాళ 19వ తారీఖు, ఇంతవరకు యీ విషయమై ఏ స్టేట్‌మెంటూ రాలేదు.

మిస్టర్ చైర్మన్ :—హోమ్ మినిష్టర్‌గారు స్పీకర్‌గారి పర్మిషన్‌తో బయటకు వెళ్ళారు. వారువచ్చిన తరువాత, యీ విషయాన్ని రెయిజ్ చేయండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :—రెండవది; పబ్లిక్ గార్డెన్‌లో పబ్లిక్‌ను ఎలవ్ చేయడం లేదు. ఇక్కడ బాలభవన్, మ్యూజియం, యితరత్రా చాలా వున్నాయి. చిన్నపిల్లలు వస్తూ వుంటారు; శాసనసభలు జరిగేటప్పుడు పబ్లిక్ గార్డెన్‌లోకి రాకుండా వెనక్కు వెళ్ళమనడం — శాసనసభ్యులకే యిది యిన్సల్టు అని మనవి చేస్తున్నాను. అంతేగాక— శాసనసభ ఎదురుగా రోడ్డను ఏ వెహికిల్‌గాని, ప్రజలుగాని తిరగడానికి వీలులేకుండా క్లోజ్ చేశారు. ఈ విషయమై నోటీసు యివ్వమంటే నేను యిచ్చాను. అది యింతవరకూ రాలేదు. స్పీకర్‌గారు పబ్లిక్‌గార్డెన్ విషయంలో నోటీసు యివ్వమని అడిగారు, యిచ్చాను.

మిస్టర్ చైర్మన్ :—ఆ నోటీసును ఆఫీసువారు చూస్తున్నారు; ఆ తరువాత డెసిషన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఆర్. మహానంద :—సింథటిక్ డ్రగ్స్ ప్రాజెక్టును సంబంధించినవారు 3,500 మంది 23వ తేదీనుండి స్ట్రయిక్ చేస్తామని నోటీసు యిచ్చారు. గవర్నమెంటుకు కూడ పంపారు. రెండవది—ప్రెస్‌లో చూస్తున్నాం, 23 నుండి తెలంగాణా ఉద్యమం ఇన్‌టెన్సిఫై చేస్తున్నామని. 3,500 మంది స్ట్రయిక్ చేయడానికి పూనుకుంటే, అది తీవ్రమైన పరిస్థితులకు దారితీస్తుంది. ఈ విషయమై ప్రభుత్వం వారు తక్షణమే చర్య తీసుకుంటారా? అని నేను అడుగుతున్నాను.

మిస్టర్ చైర్మన్ :—ప్రస్తుతం మంత్రిగారు లేరు; ఆ విషయం వారు కన్సిడర్ చేస్తారనుకుంటాను.

PAPERS LAID ON THE TABLE

ANNUAL REPORT OF THE ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD, 1968-69.

The Minister for Power (Sri V. Krishnamurthy Naidu) :—Sir, I beg to lay on the Table under Sub-Section (1) of Section 75 of the Electricity (Supply) Act, 1948 (Central Act, 54 of 1948) as amended by the Electricity (Supply) Amendment Act 1965 (No. 30 of 1966) read with Rule 39 of the Andhra Pradesh Electricity Supply Rules, 195?, a copy of the Annual report of the Andhra Pradesh State Electricity Board for the year 1968-69.

Mr. Chairman :—Paper laid.

BUSINESS OF THE HOUSE

Sri C.V.K. Rao :—We can ask certain important things. Will the Treasury Benches answer us? The Chair is about to adjourn the House. That is why I am raising a point of information.

Mr. Chairman :—The business for to-day is over. The House is adjourned to meet at 12 O'clock again.

(The House then adjourned to meet again at Twelve of the clock)

(The House re assembled at Twelve of the clock)

(Mr. Speaker in the chair)

BUSINESS OF THE HOUSE

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్— ఈ వేళ ప్రెసులో కేంద్ర ప్రభుత్వంనుంచి స్టేటుమెంటు వచ్చింది. అందులోని మెరిట్స్‌లోనికి నేను వెళ్ళడం లేదు. రీజినియల్ కమిటీ పవర్స్ ఎన్‌లార్జ్ చేస్తామని అందులో చెప్పారు. దానినిబట్టి చూస్తే ఈ బడ్జెటు సందిగ్ధావస్థలో ప్రవేశపెడుతున్నట్లు బోధపడుతుంది. ఇప్పుడు ఈ రకంగా ప్రవేశపెట్టడంవల్ల సంపూర్ణత్వం రాదు. కేంద్ర ప్రభుత్వ ప్రకటనబట్టి చూస్తే రేపు రీజినియల్ కమిటీకి వెళ్ళవలసి ఉంటుంది. అప్పుడు సెల్ఫ్ కాంట్రడిక్టరీ అవుతుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే నిర్ణయం గూర్చి రాష్ట్ర ప్రభుత్వానికి మొదలే తెలుసును. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండూ సమాలోచించుకుని నిర్ణయానికి వచ్చిన తరువాత ఇక్కడ ఈ బడ్జెటును ప్రవేశపెట్టడం రీజినియల్ కమిటీని అగౌరవపరచడం తప్ప మరేమీ కాదని చెబుతున్నాను. ఇందుకు నేను అభ్యంతరం చెబుతున్నాను.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్) :—రాత్రి వచ్చిన ఎనౌన్స్‌మెంటు ప్రకారం బడ్జెటును ప్రవేశపెట్టేముందు రీజినియల్ కమిటీలో చర్చకు పెట్టాలని స్పష్టంగాఉంది. బడ్జెటులో తెలంగాణాకు సపరేట్‌గా చూపించాలని ఉంది. ఇందులో సపరేట్‌గా చూపించారో లేదో మాకు తెలియదు. సపరేట్‌గా చూపించకపోతే ప్రవేశపెట్టడానికి వీలులేదు. ఒక వైపు తెలంగాణా ఆదాయం ఆ ప్రాంతంలోనే ఖర్చుచేస్తున్నామని చెబుతూ రెండింటిని కలిపి మసిపూసి మారేడుకాయ చేసే తతంగం సరియైనది కాదు. సపరేట్‌గా చూపించే వరకు ఇది ప్రజెంట్ చేయుడానికి వీలులేదని చెబుతున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు :—మనముందు ప్రవేశపెట్టే బడ్జెటు రాబోయే సంవత్సరానికి పాలసీ స్టేటుమెంటువంటిది కనుక రెండింటిని జోడించవలసి ఉంటుంది. "The powers now given to the Committee in regard to recruitment to services, discussion on Budget, presentation of a separate annual financial statement and the directive given to the State Government to ensure that Telangana funds are not mis-used.... ?

Mr. Speaker :—Where from you are reading ?

Sri T. Purushothama Rao :—From Today's 'Hindu' Sir.

Mr. Speaker :—Whether the presentation of the Budget is in confirmity to the existing rules or in any way voilates, if there is any such thing, I will ask the Government.

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఏ విధంగా వయలేటివ్ ఐనదో చెబుతాను బడ్జెటు అంటే చాలా ముఖ్యమైనది. రాబోయే సంవత్సరంలో మనం తీసుకునే కార్యక్రమాలు, మన ఆర్థిక ప్రగతి ప్రజలముందు పెట్టాలి. ఈ రోజున కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం ప్రకారం రీజినియల్ కమిటీకి ఎన్‌లార్జుడు పవర్సు వచ్చాయి.

Mr. Speaker :--Let us see what they are going to do. The question is whether the Government can present the Budget or not. In regard to other matters you can refer all these things, during the general discussion.

శ్రీ టి. పురుషోత్తమరావు :—పాలసీ మాటర్ ఐనప్పుడు కరెక్టుగా రిఫ్లెక్టు కావాలి కదా. ఇక్కడ ఒక పరిస్థితి ఉత్పన్నం అవుతున్నది.

Mr. Speaker :--You have raised a point of order. That is in regard to interpretation of the rules. You yourself admitted that they were not in any way violating the rules. If that is so, how does the point of order arises ?

శ్రీ టి. పురుషోత్తమరావు :—దీనిని సూక్ష్మంగా అర్థం చేసుకోవలసి ఉంటుంది. ఇక్కడ బడ్జెటు ప్రజెంట్ చేసినతరువాత ఒక ఇంపార్టెంట్ ఇస్యూమీద —

Mr. Speaker :--Do not you want the Government to present the Budget ? Are you objecting to the presentation of the Budget ?

శ్రీ జి. లచ్చన్న :—వోట్ అన్ అక్కౌంటు పెట్టుకునే అలవాటు మనకు ఉంది కదా. అది ఇప్పుడు పెట్టుకుని డిటెయిల్డ్ బడ్జెటు తరువాత పెట్టుకోవచ్చునని.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—టైం ఉంది కదా అని నేను హోటలుకు పోయి కాఫీ త్రాగివచ్చి సంతకం పెడుతూంటే ఎవరో ఒకరు మీరు శాసన సభలో చాలా వాగుతున్నారు అన్నాడు. ఆ మనిషి ఎవరో నాకు తెలియడం లేదు. ఇక్కడ మాకు సరియైన రక్షణ లేదా అని అడుగుతున్నాము.

Mr. Speaker :--I will get it enquired.

Sri K. Lakshman Bapuji :—On the other day, some gentlemen was noting down my speech. ఆ రోజున తమరు చెప్పారు. ఇంతలోనే అతడు వెళ్ళిపోయాడు.

Mr. Speaker :--I do not know how they are able to come and note down. I have given definite instructions not to allow any Police Officer there and if any Police Officer is there, I will immediately take action against him.

PRESENTATION OF THE ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1970-71

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :— అధ్యక్షా,

1970-71 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ బడ్జెటును నివేదిస్తున్నాను.

రాష్ట్రంలోని, దేశంలోని ఆర్థిక పరిణామాలను దృష్టిలో వుంచుకొని, బడ్జెటును రూపొందించటం జరిగింది. ఈ ఏడాది రాష్ట్రంలోని ఆర్థిక స్థితిగతుల ముఖ్యమైన తీరుతెన్నుల గురించి ముందు క్లుప్తంగా ప్రస్తావిస్తాను. వచ్చే ఏడాది బడ్జెట్ పరిస్థితుల గురించి తర్వాత ముచ్చటిస్తాను.

ఆర్థిక ధోరణులు

ఇటీవల కొన్ని నెలలుగా ప్రకృతి మనపట్ల ఇదివరకెప్పుడూలేని నిర్దాక్షిణ్యాన్ని చూపుతూ వస్తోంది. ఇది గౌరవ సభ్యులకూ తెలుసు వివిధ వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా వుండటం పరిపాటైపోయింది. కోస్తాజిల్లాలపై తుఫానులు నిర్విరామంగా దాడి చేయటం, తుఫానుల తర్వాత అదేపనిగా కుంభవృష్టి,—వీటన్నిటి ఫలితంగా వ్యవసాయరంగపు ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిన్నది. 1964-65లో 75.82 లక్షల టన్నులు ఉన్న ఆహార ధాన్యాల ఉత్పత్తి 1965-66 నాటికి 60 01 లక్షల టన్నులకు తగ్గిపోయింది. అయితే 1966-67లో 68.23 లక్షల టన్నులకు, 1967-68లో 70.79 లక్షల టన్నులకూ పెరిగింది. కాని 1968-69లో ఉత్పత్తి మళ్ళీ తగ్గింది. 65.68 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు మాత్రమే పండినై. తుఫానులు, వానల మూలంగా ఈ ఏడాది జరిగిన నష్టం ఫలితంగా, మొత్తం రాష్ట్ర ఆర్థిక దృశ్యం ప్రోత్సాహకరంగా వుండేట్టు లేదు. మనది ప్రధానంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ. కాబట్టి వ్యవసాయ రంగంలోని ఉత్పత్తిలోని ఒడుదుడుకులపైన ఆధారపడి వుంటుంది–మొత్తం ఆర్థిక పరిస్థితి. ఇక వ్యవసాయరంగపు ఆకాశంలోని నల్లమబ్బుల ఫలితంగా, మన ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొనే ఉరుము మెరుపులను మనం ఊహించవచ్చు.

పారిశ్రామిక ఉత్పత్తి రంగంలోని ధోరణులుకూడా అటూఇటూగా వున్నయ్—పంచదార, యంత్రపు పనిముట్లు, సిమెంటు ఉత్పత్తుల రంగాల్లో ఉత్పత్తి బాగా పెరిగినా, ఇక ఉద్యోగాలవిషయంలో, రాష్ట్ర. కేంద్ర ప్రణాళికల్లో పెట్టుబడుల స్థాయి తగ్గటంవలన, అలాగే ప్రైవేటు రంగంలో తక్కువ పెట్టుబడులవలన ఉద్యోగావకాశాలు సన్నగిల్లినై.

ఇప్పుడు వివిధశాఖల కార్యకలాపాల గురించి, పథకాలగురించి సంక్షిప్తంగా సమీక్షిస్తాను.

వ్యవసాయం

వ్యవసాయిక ఉత్పత్తికి చెందిన కొత్త విధానంలో ఎక్కువ దిగుబడినిచ్చే రకాల కార్యక్రమం, అనేక పంటల కార్యక్రమం ముఖ్యమైన అంశాలు. 1969-70లో వరికింద 10.33 లక్షల ఎకరాలు, సంకరజొన్న కింద 2 లక్షల

ఎకరాలు, సంకర మొక్కజొన్నకింద 0.60 లక్ష ఎకరాలు, మేలురకపు మెక్సికన్ గోధుమక్రింద 0.22 లక్ష ఎకరాలు ఉండాలని ఉద్దేశించాం. నుండి 1970-71 లో వీటికింద వరుసగా 14.80 లక్షల ఎకరాలు, 3.90 లక్షల ఎకరాలు. 1 లక్ష ఎకరాలు, మేలురకపు మెక్సికన్ గోధుమకింద 1 లక్ష ఎకరాలు సాగుచేయాలని ఉద్దేశించాం, ఈ లక్ష్యాలను సాధించేందుకై, మేలురకం విత్తనాల ఉత్పత్తిని, ఎరువులు, తెగుళ్ళ మందులను సప్లయిచేయడం, నీటిసాగువసతులను విస్తరించటం, రైతుల శిక్షణ, విద్య కార్యక్రమాలు తీవ్రతరం చేయబడినై. మహాదేవ మంగళం, మల్లుమెడ, సామర్లకోటలలో ఏర్పాటు చేయాలనుకొన్న విత్తన తయారీ కేంద్రాల స్థాపన పూర్తి అవుతోంది. 1970-71 నుంచి పనిచేయవచ్చు. ఎరువులను సక్రమంగావాడి, వినియోగించటంలో రైతులకు సహాయపడేందుకై, మరొక మూడు భూసార పరీక్ష కేంద్రాలను విశాఖపట్నం వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటుచేయాలని అనుకుంటున్నాం. భూసంరక్షణ కార్యక్రమాన్ని 1970-71లో 1.60 లక్షల ఎకరాలకు వ్యాప్తిచేసేందుకై తీవ్రతరం చేయటం జరుగుతోంది. 1969-70లో ఈ కార్యక్రమం 0.90 లక్ష ఎకరాల మేరకు మాత్రమే వర్తించింది. రాయలసీమ ఎర్ర, నల్ల నేలల్లోకూడా మెట్టసాగును ప్రదర్శించి చూపే కార్యక్రమాలు ప్రతిపాదించబడినై. హైదరాబాద్ నగర సమీపంలో, పరిసరాల్లో భూగర్భ జల వసతుల పరిశోధనల విషయమై కెనడా ప్రభుత్వ సహాయాన్ని మన ప్రభుత్వం స్వీకరించింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఊసర క్షేత్రాల్లో వ్యావసాయిక అభివృద్ధికోసం ఒక భారతీయ-ఫ్రెంచి పథకం అనంతపురం జిల్లాలో అమలుఅవుతోంది. ఈ ప్రాంతంలో పెరగగల కొత్త రకాలు, జాతుల పరిశోధనల గురించిన పథకాలకు 3 సంవత్సరాలపాటు ఫ్రెంచి ప్రభుత్వం సహాయంచేయటానికిసిద్ధంగా ఉన్నది. మొక్కల గరిష్ఠ నీటి అవసరాలకు, నీటి వినియోగానికి సంబంధించిన పరికరాలకు, విధానాలకుకూడా ఈ పరిశోధనలు వర్తిస్తాయ్.

వ్యావసాయిక పారిశ్రామిక సంస్థ ఈ ఏడాది బాగానే ప్రగతి సాధించింది. 1969 జూన్ ఆఖరుకు ఈ సంస్థ సంపాదించిన లాభాలు కొద్దిపాటివే అయినప్పటికీ, భవిష్యత్తు ఆశాజనకంగా వుంది. సంస్థ ఎన్నో క్రాలర్ ట్రాక్టర్లను సమకూర్చుకోగలిగింది. ప్రాజెక్టు ప్రాంతాల్లో బంజరు భూములను సాగులోకి తెచ్చేందుకై ఇవి ఉపయోగపడుతై. భూగర్భజల వసతుల వినియోగం విషయంలోకూడా ఈ సంస్థ చాలా కృషిచేసింది. కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన పథకం దృష్ట్యా, ప్రాజెక్టు ప్రాంతాల్లో, ముఖ్యంగా నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాంతాల్లో అవసరమైన మార్కెట్లను అభివృద్ధిచేసేందుకు కావలసిన పనిని ఈ సంస్థ ప్రారంభించాలనుకుంటోంది.

సహకారరంగం

వ్యవసాయ నిమిత్తమై తక్కువ గడువు, మధ్యరకం అప్పులను ప్రాథమిక పరపతి సంఘాలద్వారా సహకార కేంద్ర బ్యాంకులు 1968-69 లో రూ. 25.04 కోట్లను మంజూరు చేసింది. 1967-68 లో మంజూరైన మొత్తం రూ. 20.58

కోట్లు మాత్రమే. 1969-70 లో లక్ష్యం రూ. 40 కోట్లు. వ్యవసాయ రంగానికి కావలసిన పరపతికి, సహకార కేంద్ర బ్యాంకులు ఇచ్చే మొత్తానికి మధ్యనున్న లోటును భర్తీ చేసేందుకై, రిజర్వుబ్యాంకు ఒక పథకాన్ని రూపొందించింది. సహకార కేంద్ర బ్యాంకులు పటిష్ఠంగా లేని ప్రాంతాల్లో ఎన్నిక చేసిన కొన్ని వ్యవసాయ పరపతి సంఘాలద్వారా రైతులకు వ్యాపారబ్యాంకులు ఈ రిజర్వు బ్యాంకు పథకంద్వారా అప్పులను మంజూరు చేస్తాయ్. ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. 13 కేంద్ర బ్యాంకుల ప్రాంతాల్లో అమలు జరుపబడుతుంది. వచ్చే ఖరీఫ్ తరుణంనుంచి వ్యాపార బ్యాంకులు సహకార సంఘాలద్వారా రైతులకు డబ్బును సమకూరుస్తాయని అనుకుంటున్నాం.

భూమి తనఖా బ్యాంకులు 1969-70 లో రూ. 25కోట్లమేరకు ఋణాలను ఇవ్వవచ్చు. 1970-71 లక్ష్యం రూ. 28 కోట్లు. ఇప్పటివరకు 70 క్షేత్రాభివృద్ధి పథకాలు రూపొందించబడినై. వీటికై రూ. 36 22 కోట్లు ఖర్చుఅయింది. 1969-70 లో 2.45 లక్షల ఎకరాలు ఈ కార్యక్రమంవలన బాగుపడినై. అగ్రికల్చరల్ రిఫైనాన్స్ సంస్థ ఇప్పటివరకు 44 పథకాలను మంజూరుచేసింది.

వ్యవసాయ పరపతి రంగంలో డబ్బు సమకూర్చేసంస్థలు చిన్నరైతాంగానికి సహాయపడేందుకై ప్రభుత్వం వివిధ విధానాలను రూపొందిస్తోంది. పరపతి సంఘాలు చిన్న రైతాంగంపట్ల ఇంతవరకూ తగిన శ్రద్ధచూపటం జరగటంలేదు.

పాడి అభివృద్ధి

విజయవాడ పాలపొడి కర్మాగారం 1969 ఏప్రిల్ లో పని ప్రారంభించింది. 1969 అక్టోబర్ నుంచి స్కిమ్ పాలపొడి, నెయ్యి ఉత్పత్తి అవుతున్నయ్. ఆ ప్రాంతంలోని ఉత్పత్తిదారల కోరిక, తమ మిగులు సరుకునంతా అమ్మోయాలనే కోరిక ఈ విధంగా నెరవేరింది.

గుజరాత్ రాష్ట్రంలోని ఆనంద్ ప్రాంతం పద్ధతిలాగా, గ్రామాల్లో పాలను సహకారరంగంద్వారా సేకరించాలనే మరొక ముఖ్యకార్యక్రమాన్ని 1970-71లో అమలుజరపాలని అనుకుంటున్నాం. ఇందుకు నాందిగా, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 100 సహకార సంఘాలను ఏర్పాటుచేయాలనివుంది. పరపతిఅవసరాలు, పశుగ్రాసపు సప్లయి, నాయకత్వ శిక్షణ, సేకరణ కేంద్రాల నిర్వహణలో పాల్గొనటం—ఈ వివిధ కార్యక్రమాలకు యీ సహకార సంఘాలు సాధనాలుగా ఉపయోగపడుతై.

1969-70 లో కడపజిల్లాలో మైదుకూరువద్ద పాలను శీతలంచేసే కేంద్రం ఒకటి ఏర్పాటుచేయబడుతోంది. రోజుకు 10 వేల లీటర్ల పాలను సరఫరాచేయగల సమగ్ర కేంద్రాన్ని 1970-71 లో కర్నూలులో ప్రారంభించాలని ఉంది. వచ్చే ఏడాది ఒక పాల కేంద్రాన్ని అనంతపురంలోకూడా ఏర్పాటుచేయాలనే ప్రతిపాదన ఒకటి వుంది.

నీటిసాగు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో కుడి కాలవ, దాని శాఖలకు చెందిన మొదటి 57 మైళ్ల ప్రాంతంలో 6.77 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని సప్లయిచేసే పనులన్నీ పూర్తి అయినయ్ అలాగే ఎడమ కాలవ, దాని శాఖలకు చెందిన మొదటి 58 మైళ్ల ప్రాంతంలో 2.30 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిసాగును సమకూర్చే పనులన్ని పూర్తి అయినయ్. 1969-70 లో నాగార్జున సాగర్ ఎడమ కాలవకయ్యే ఖర్చుకై రూ. 100 లక్షల వరకు అదనపు ధన సహాయాన్ని అందించటానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. అంటె ఈ సంవత్సరపు మొత్తం ఖర్చు రూ. 11.40 కోట్లు. ఇప్పటివరకు ప్రాజెక్టు పైన అయిన ఖర్చు రూ. 153.68 కోట్లు. 1970-71 కార్యక్రమంబట్టి రూ. 10 20 కోట్లు ఖర్చు కావచ్చు.

పోచంపాడు ఆనకట్ట, కాలవల పని చురుగ్గా సాగుతోంది. 1969-70 లో ప్రణాళిక కేటాయింపు రూ. 6 కోట్లకు పెంచబడింది. కాగా, అదనంగా, కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయలను సమకూర్చింది. అంటె, ప్రాజెక్టుకు మొత్తం ఏడాది కేటాయింపు రూ. 7 కోట్లు. ఈ అదనపు కేటాయింపు ఫలితంగా, పని వేగం హెచ్చింది. జూన్ 1970 నాటికి 40 వేల ఎకరాలకు నీటి సాగును సమకూర్చగల కార్యక్రమం నిర్దేశించబడింది. 1970-71 లో ప్రాజెక్టు ఖర్చు రూ. 6 కోట్లు ఉండవచ్చునని అంచనా.

గోదావరి బ్యారేజి పథకానికిగాను రూ. 26.59 కోట్లు ఖర్చు మంజూరు చేయబడింది. ప్రస్తుత సంవత్సరంలో పని ప్రారంభించాలని అనుకొంటున్నాం. వచ్చే సంవత్సరం పని వేగంగా జరుగుతుంది.

కృష్ణా, గోదావరి మాగాణి ప్రాంతంలోని మురుగు పారుదల పథకాల పట్ల ప్రభుత్వం చూపుతున్న ప్రాముఖ్యము, శ్రద్ధ గౌరవసభ్యులకు తెలుసు. మురుగు సెస్సు వసూళ్లద్వారా లభించే డబ్బుతో పని ప్రారంభించాలని మొదట్లో అనుకున్నాం. అయితే కోస్తా జిల్లాల్లో తుఫానువలన కలిగిన నష్టం మూలంగా ఈ సెస్సును వసూలుచేయటానికి వీలులేకపోయింది. ప్రస్తుత సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ. 3 కోట్ల ఋణ సహాయం ధర్మమా అని, రూ. 9 కోట్లు ఖర్చు అయ్యే పనులు అమలు జరుగుతున్నయ్. 1970-71 లో మురుగు సెస్సు వసూళ్లను మొదలుపెట్టి, రూ. 5 కోట్లు ఖర్చు అయ్యే కార్యక్రమాన్ని అమలుజరపాలని అనుకుంటున్నాం.

నిజాంసాగర్ ప్రాజెక్టుకు అభివృద్ధి లెవీ కింద కొన్ని అభివృద్ధులను సాధించే ముసాయిదా పథకం 1969 డిసెంబర్ లో ప్రకటించబడింది. తుది ప్రకటన కూడా ప్రకటించబడింది. వివరాలతోసహా అంచనాలు పూర్తి అవుతున్నయ్.

పులివెందల ప్రాజెక్టు "ప్రో-ఫార్మా" అంచనాలు కేంద్ర జలవిద్యుత్ సంఘానికి, ప్రణాళికా సంఘానికి ఆమోదానికై పంపబడినై. అభివృద్ధి లెవీ మొదటి దఫా చెల్లింపు అందగానే, పథకపు పని ప్రారంభం అవుతుంది.

అభివృద్ధి లెవీనీ ముందుగా చెల్లించగలిగేందుకై రైతులకు ఋణాలను ఇవ్వటానికై ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు ఒక పథకాన్ని తయారు చేసింది.

వంశధార ప్రాజెక్టు ఒకటవ దశ విషయంలో అంచనాలను పూర్తిచేసే సన్నాహాలు జరుగుతున్నయ్. కేంద్ర జల విద్యుత్ సంఘంవారి ఆమోదం త్వరలో లభించగలదని ఆశిస్తున్నాం.

నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టు విషయమై పరిశోధనలు చురుగ్గా సాగుతున్నయ్. పూర్తి అవగానే, నివేదిక కేంద్ర ప్రభుత్వానికి పంపబడుతుంది.

అభివృద్ధి లెవీ సేకరణ పూర్తి అవగానే, నిజాంసాగర్ రిమోడలింగ్ పని ప్రారంభం అవుతుంది. పంట కాలవల మరమ్మతులపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపబడుతుంది. తగిన సవరింపు కేటాయింపులద్వారా ఇందు నిమిత్తమై 1970-71 ప్రణాళికలో రూ. 25 లక్షలను సమకూర్చగలమని ఆశిస్తున్నాం.

తెలంగాణాలో 840, ఆంధ్రలో 586 చిన్న నీటిసాగు పథకాలు అమలు జరుగుతున్నయ్. కాగా తెలంగాణా అభివృద్ధి ప్రత్యేక పథకంక్రింద తెలంగాణా జిల్లాల్లో రూ. 78 లక్షలు ఖర్చు అయ్యే 147 కార్యక్రమాలు అమలు జరుగుతున్నయ్. 1969-70 ఆఖరుకు, అదనంగా 61 వేల ఎకరాల సాగు సమకూరగలదని ఆశిస్తున్నాం.

విద్యుచ్ఛక్తి

రాష్ట్రంలో అందుబాటులోనున్న ఉత్పాదనశక్తి సుమారు 680 మెగా వాట్లు. 4వ ప్రణాళికాంతానికి అంటే 1973-74 నాటికి 1,068 మెగా వాట్లకు పెరగవచ్చు. ఇక అవసరాల దృష్ట్యా, ఇప్పటివరకు గరిష్ఠస్థాయి 425 మెగా వాట్లు. 1673-74 నాటికి 1160 మెగా వాట్లకు పెరుగుతుంది. ఈ అదనపు అవసరాల దృష్ట్యా, 1970-71 నుంచి విద్యుత్తు సప్లై తగినంత లేక, తరుగుగా వుండవచ్చు. అయితే 62.5 మె. వాట్ల రామగుండం కేంద్రం పని ప్రారంభించితే 1970 ఆఖరుకు ఈ తరుగు తీరవచ్చు. కాని కొత్తగూడెం 3వ దశ (2×110 మె. వా). దిగువ సీలేరు (2×100 మె. వా) కేంద్రాలు 1972-73, 1973-74 సంవత్సరాల్లో వినియోగంలోకి వచ్చేదాకా విద్యుత్తుకొరత పెరుగుతూనే వుంటుంది.

1967-68 లో తలసరి విద్యుత్తు వినియోగం 36 యూనిట్లువుంటే, 1968-69 లో 44 యూనిట్లకు పెరిగింది. 1970-71 నాటికి 51 యూనిట్లకు పెరగవచ్చు. రాష్ట్రంలోని మొత్తం 27,307 నగరాలు, గ్రామాల్లో, 4వ ప్రణాళిక ప్రారంభం (1969-70) నాటికి 5,757 గ్రామాలకు విద్యుత్తు లభించింది. ఇక విద్యుత్తు లభించిన పంప్‌సెట్లు 1,22,321, 1969-70 లో విద్యుదీకరణ కార్యక్రమంబట్టి, ఇదివరలో కొరతలాగా వుండిపోయిన 827 గ్రామాలకు

మామూలు ప్రణాళికలోని 857 క్రొత్త గ్రామాలకు విద్యుత్తు లభిస్తుంది. ఇదికాక తెలంగాణా అభివృద్ధి పథకం క్రింద 360 క్రొత్త గ్రామాల్లో కూడా విద్యుత్ ప్రసారము లభిస్తుంది. 1969-70 లో విద్యుత్తు లభించిన పంప్ సెట్లు 40,600 ఉండవచ్చు. కొరటాలా వాటితోసహా వెయ్యి గ్రామాలకు 1970-71 కార్యక్రమం విస్తరించవచ్చు.

శ్రీశైలం ప్రాజెక్టు పని బాగా చురుగ్గా సాగుతోంది. ఇప్పటివరకు అయిన ఖర్చు రూ. 25.67 కోట్లు, 1970-71 కి రూ. 3.50 కోట్లు కేటాయించబడినై.

పరిశ్రమలు

రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని వేగిరపరచటానికిగాను రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాల కృషి చేస్తోంది.

కేంద్ర ప్రభుత్వపు అణుశక్తి విభాగంవారు నెల్లూరు జిల్లా, శ్రీహరికోట లంకలో రాకెట్ కేంద్రాన్ని నెలకొల్పటానికి పని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ వసతులను సమకూరుస్తోంది. సాంకేతిక అభివృద్ధి దృష్ట్యానేకాక, ఈ ప్రాంతంలోని ఆర్థిక కార్యకలాపాలుకూడా ప్రాజెక్టు పెట్టుబడులవలన అధికం కాగలవు. రామగుండంవద్ద, బొగ్గు ఆధారంగావుండే ఎరువుల కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. విశాఖపట్నంవద్ద Zinc Smelter కేంద్రం నాల్గవ ప్రణాళిక కాలంలో ఏర్పాటు కావచ్చు. మన రాష్ట్రంలో ఉక్కు కేంద్రాన్ని, స్కూటర్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెబుతున్నాం. మన మాటలు ఫలిస్తాయనే ఆశిస్తున్నాం.

హైదరాబాదులో Tele-Communication Cable కర్మాగారాన్ని నెలకొల్పటానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. దీని అంచనా ఖర్చు సుమారు రూ. 9 కోట్లు. మరొక ముఖ్య విషయం ఏమిటంటె, గుంటూరు జిల్లాలోని అగ్నిగుండాలవద్ద సీసం, తుత్తునాగం, రాగి నిధులను వెలికితీసుకొని రావటం. మొదటి దశగా బండ్లమట్టువద్ద ఇటీవలే పని ప్రారంభమైంది కడప జిల్లాలో ఆస్బెస్టాస్‌తోపాటు, వజ్రకరూర్‌లో, రామళ్లకోటలో వజ్రాల నిధుల పనికూడా పెద్ద ఎత్తున చేపట్టటం జరుగుతుందని ఆశిస్తున్నాం. రాయలసీమ, తెలంగాణాల్లో ఖనిజ పరిశ్రమల అభివృద్ధిపట్ల ప్రభుత్వం శ్రద్ధాసక్తులు చూపుతోంది.

ప్రభుత్వ యాజమాన్యంలోవున్న పారిశ్రామిక అభివృద్ధి సంస్థ. ఇండో-నిప్పన్ ప్రెసిషన్ బేరింగ్స్ లిమిటెడ్ నిర్వహణను తీసేసుకుంది. బాల్ బేరింగ్స్ ప్రాజెక్టుపై పని జరుగుతోంది. 1970-71 లో ఇది వినియోగంలోకి రావచ్చు. రాష్ట్రంలో క్వార్ట్జ్ సమృద్ధిగావుంది. దీని వినియోగంద్వారా క్రిస్టల్ గ్లాస్, హాలోవేర్ తయారికోసం అసోసియేటెడ్ గ్లాస్ పరిశ్రమలను పెంపొందించటానికి ఈ సంస్థ పూనుకున్నది. వివిధ రకాల పరిశ్రమలకు చెందిన సుమారు 90 ప్రాజెక్టులకు ఈ సంస్థ ఆర్థిక సహాయాన్ని సమకూర్చింది. టైర్లు, ట్యూబులు, ఫౌండ్రి గ్రేడ్ పిగ్ ఐరన్, ఎలక్ట్రానిక్ భాగాలు—వీటితో సహా ఎన్నో పరిశ్రమలను పెంపొందిచాలని ఈ సంస్థ భావిస్తోంది.

ఏర్పడిన 13 సంవత్సరాలుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ రూ. 15.09 కోట్ల వరకు ఋణాలను మంజూరు చేసింది. వివిధ పారిశ్రామిక వ్యవస్థలకు వాటాధనంకింద రూ. 21 లక్షలను, డిబెంచర్లకై రూ. 34 లక్షలను సంస్థ సమకూర్చింది. కొద్దిపాటి సాధనసంపత్తివున్న వారిని, చొరవున్నవారిని ఉత్సాహపరచేందుకై, ఈ సంవత్సరం సహకార జామీన్ (Collateral Security) పద్ధతిని ఈ సంస్థ నూటికి నూరు పాళ్లు ఋణ సహాయం సమకూర్చింది.

రోజుకు 1,250 టన్నుల శక్తివున్న, కొత్త చెరకు కర్మాగారాన్ని జహీరాబాదు వద్ద ఏర్పాటు చేయటానికై కేంద్ర ప్రభుత్వం నిజాం చెరకు కర్మాగారానికి, లైసెన్సును మంజూరు చేసింది. 1972-73 లో కొత్త కేంద్రం పని చేస్తుంది.

సహకార రంగంలోని చెరకు పరిశ్రమను బలపరచేందుకై ప్రభుత్వం వివిధ చర్యలను తీసుకొంటుంది. ప్రతి కర్మాగార ప్రాంతంలోని భూగర్భ జల వసతులను పరిశోధించి, వినియోగించేందుకై వ్యవసాయిక-పారిశ్రామిక సంస్థ సేవాసహకారాలను సమకూర్చుకోవటం జరిగింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు, పోచంపాడు, రాజోలిబండ మళ్లింపు పథకం, కర్నూలు-కడప కాలవ — వీటి వలన ఏర్పడే ఆయకట్టు దృష్ట్యా ముఖ్యంగా తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల్లో కొత్తగా చెరకు కర్మాగారాలను ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం కృషి చేస్తుంది. 9 పథకాలు రూపొందించబడినై — తెలంగాణాలో 3, రాయలసీమలో 3, మిగతావి కోస్తా జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాల్లోనూ.

వివిధ స్థాయిల్లో ఇండియా స్టేట్ బ్యాంకుతో కలసి, ఈ ఏడాది రాష్ట్రంలో చాలా చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేయాటానికి వీలు పడింది, ఇవి మొత్తం 3,766. ధన సహాయం మొత్తం రూ. 24.88 కోట్లు. ఈ విధంగా చూస్తే, యూనిట్ల దృష్ట్యా మొత్తం దేశంలోని అగ్రస్థానానికి చెందిన సహాయం ఇది. చిన్నతరహా పరిశ్రమలకు ఆర్థికంగా సహాయం చేయటంలో వ్యాపార బ్యాంకులు ఇదివరలోకన్న ఇంకెక్కువగా తోడ్పడగలవని ఆశిస్తున్నాం.

ఆరోగ్యం, వైద్యం

1969-70 లో ఆరోగ్య, వైద్య రంగంలో జరిగిన కృషి వలన విశాఖపట్నం, గుంటూరు వైద్య కళాశాలల్లో. ఆసుపత్రుల్లో చెవి, ముక్కు, గొంతు కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేయటం జరిగింది. విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు, హైదరాబాదు వైద్య కళాశాలల్లో, ఆసుపత్రుల్లో అదనంగా ఆర్థోపెడిక్ విభాగాలు ఏర్పాటు అయినై. గుంటూరులో న్యూరో శస్త్ర చికిత్స విభాగం ఏర్పాటు చేయబడింది. సికింద్రాబాదు, గుంటూరు బోధనా వైద్య కళాశాలల్లో ఆసుపత్రుల్లో కార్డియాలజీ విభాగాలు మంజూరు చేయబడినై — అలాగే సికింద్రాబాద్, గుంటూరుల్లో కార్డియక్ శస్త్ర చికిత్స విభాగాల స్థాపన కూడా.

కుటుంబ నియంత్రణ పథకాల అమలు విషయమై అత్యధిక ప్రాధాన్యం చూపబడుతూనే వుంది. కార్యక్రమాన్ని ఇంకా తీవ్రతరం చేసేందుకై, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తిరిగి రూపొందించి సవరించటం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశం ప్రకారం, అదనపు సిబ్బంది నియమించబడింది. స్టెరిలైజేషన్ వార్డులు, కుటుంబ నియంత్రణ ఉప కేంద్రాల నిర్మాణపు పని చురుగ్గా సాగుతోంది. 1969-70 కి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 2.376 లక్షల స్టెరిలైజేషన్ల లక్ష్యం పూర్తిగా నెరవేరుతుందనే అనుకుంటున్నాం. ట్యూబెక్టమీల విషయంలో దేశంలో మన రాష్ట్రానికే అగ్రతాంబూలం అని ఆశించవచ్చు.

విద్య

"కేర్" సంస్థ సహాయంతో సమీకృత క్షీర పథకం ద్వారా హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాల్లో ప్రాథమిక పాఠశాలల బాల బాలికలకు సీసాల పాలను సప్లై చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇందుకై 1969-70 లో రూ. 1.50 లక్షలు కేటాయించబడినై.

1969-70 విద్యా సంవత్సరం నుంచి రెండేళ్ల ఇంటర్మీడియట్ కోర్సును ప్రవేశపెట్టే సందర్భంలో, ఎంచుకున్న కొన్ని హైయర్ సెకండరీ పాఠశాలలు మల్టిపర్పస్ ఉన్నత పాఠశాలలు వగైరా జూనియర్ కళాశాలలుగా మార్చబడినై. ఆంధ్ర ప్రాంతంలో 70 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 15 ప్రైవేటు జూనియర్ కళాశాలలు పని చేస్తున్నయ్. తెలంగాణాలో 1969 డిసెంబర్‌లో పరీక్షలు జరిగినై కాబట్టి, ఆంధ్రలో లాగా జూనియర్ కళాశాలలను ప్రారంభించటానికి వీలుపడలేదు. 1970 ఫిబ్రవరి నుంచి ఇవి పని చేయటం మొదలవవచ్చు.

సాంఘిక సంక్షేమం

గాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా, 1969-70 లో హరిజనుల, షెడ్యూల్డు జాతుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కోటి రూపాయలను కేటాయించినట్లు గౌరవ సభ్యులకు తెలుసు. ఈ అదనపు కేటాయింపు వలన సంక్షేమ కార్యక్రమాలకు మంచి వూతం వచ్చింది. వచ్చే ఏడాది కేటాయింపును అధికం చేయాలనికూడా వుంది. సమాజంలోని ఈ పేద వర్గాలను, ముఖ్యంగా షెడ్యూల్డు కులాలను ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యల్లో ఒకటి — ఆరోగ్యవంతమైన పరిసరాల్లో ఇళ్ళ స్థలాలను సమకూర్చగలగటం. దేశంలో లక్షలాది ప్రజలకు నివాస స్థలమనేదే యింకా సమస్యగా వుంటోంది. షెడ్యూల్డు కులాలకు, జాతులకు, మిగతా వెనకబడిన వర్గాలకు ఇళ్ళ స్థలాలను సమకూర్చేందుకై 1970-71లో కోటి రూపాయలను కేటాయించాలని ప్రతిపాదించబడింది. సమాజంలోని దుర్బల వర్గాల జీవన పరిస్థితులను మెరుగుపరచాలన్న ప్రభుత్వ కృషికి ఈ పెద్ద కేటాయింపు నిదర్శనం.

నాల్గవ పంచవర్ష ప్రణాళిక

1969 ఏప్రిల్‌లో జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో నాల్గవ ప్రణాళికా ప్రతిపాదనలను పరిశీలించినప్పుడు, అయిదవ ఆర్థిక సంఘపు తీర్పు దృష్ట్యా, వనరుల విషయాన్ని తిరిగి పరిశీలించాలని నిర్ణయించటం జరిగింది. ఇలా పునఃపరిశీలన జరిగాక, మన రాష్ట్రపు నాల్గవ ప్రణాళికను గురించిన సంప్రదింపులు గత నవంబరులో జరిగినై. లభ్యం కాగల వనరుల దృష్ట్యా, ప్రణాళికా సమితి రూ. 409 కోట్ల వినియోగాన్ని సూచించింది. అయితే ఇంత చిన్న ప్రణాళిక రాష్ట్రానికి సమ్మతంకాదని రాష్ట్ర ప్రభుత్వము తెలియజేసింది. జాతీయ ప్రణాళికలో ప్రభుత్వరంగాన్ని అధికం చేయాలన్న కోరికపై నిర్ణయం జరిగిన తర్వాతనే రాష్ట్ర నాల్గవ ప్రణాళికా వినియోగం విషయమై ఒక నిశ్చయానికి రావాలని అన్నాం. అఖిల భారత సగటు స్థాయి కన్న తక్కువ తలసరి వినియోగంవున్న రాష్ట్రాలకు మాత్రమే ప్రభుత్వ రంగంలోని అదనపు కేటాయింపులను మంజూరు చేయాలన్న విషయమై కూడా ఒక నిశ్చయానికి రావాలి. నాల్గవ ప్రణాళిక పరిమాణం గురించి, పథకం గురించి ఇంకా నిర్ణయించవలసి వుంది. ప్రణాళిక పరిమాణంలో, ప్రభుత్వరంగపు వ్యయంలో ఆశించిన పెరుగుదల దృష్ట్యా మన రాష్ట్రపు ప్రజల అవసరాలను, ఆశయాలను ప్రతిబింబించగల ప్రణాళికను అమలు జరుపగలమని ఆశిస్తున్నాం.

1969-70 వార్షిక ప్రణాళిక

తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి పథకాల రూ. 8 కోట్లతో సహా రూ. 87.50 కోట్ల వినియోగాన్ని 1969-70 బడ్జెట్ సూచించింది. ఆ తర్వాత నాగార్జునసాగర్ ఎడమ కాలవకు అదనంగా ఒక కోటి రూపాయలను, పోచంపాడు ప్రాజెక్టుకు ఒక కోటి రూపాయలను సమకూర్చటానికి మన అభ్యర్థనపై కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈ ఏడాది ఇంకా కొన్ని అదనపు కేటాయింపులు రూ 170.80 లక్షల మేరకు సమ్మతించబడినై. ఇండో-నిప్పన్ బాల్ బేరింగ్ ప్రాజెక్టుకు ఒక కోటి ఈ మొత్తంలో చేరివుంది. రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ వినియోగంకూడా రూ. 40.66 కోట్లకు పెరగవచ్చునని అనుకుంటున్నాం. మొదట్లో అనుకున్న ప్రణాళిక కేటాయింపు రూ. 84.28 కోట్లు. వీటి దృష్ట్యా, వివిధ రంగాల్లో తరుగుల దృష్ట్యా 1969-70 సవరించిన ప్రణాళిక వ్యయం సుమారు రూ. 94.62 కోట్లు ఉండగలదని అనుకుంటున్నాం.

1969-70 బడ్జెట్‌లో, రాష్ట్ర ప్రణాళికా పథకాలకుగాను కేంద్ర సహాయం రూ. 66.87 కోట్ల మేరకు లభించగలదని భావించాం. ఆ సంగతిని ఇప్పుడు గుర్తు చేస్తున్నాను. అయితే, నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టులకని ఇచ్చిన రూ. 2 కోట్లతోసహా ఇప్పటివరకు కేంద్రప్రభుత్వం చేస్తామన్న సహాయం రూ. 45 కోట్లు మాత్రమే! ఈ ఏడాదిలో కేంద్ర ప్రభుత్వపు అదనపు సహాయం అందని పక్షంలో, వనరుల విషయంలో కొంచెం దెబ్బ ఏర్పడవచ్చు అనుకుంటున్నాము.

1970-71 వార్షిక ప్రణాళిక

నాల్గవ ప్రణాళికా పరిమితిని, పథకాన్ని ఎందుకు పూర్తిచేయటానికి వీలులేకపోయిందో, ఇంతకుముందు ప్రస్తావించాను. గత సంవత్సరాల పనుల కొనసాగింపు దృష్ట్యా, ముసాయిదా నాల్గవ ప్రణాళికలో ఉద్దేశించిన అభివృద్ధి సూచనల దృష్ట్యా, 1970-71 వార్షిక ప్రణాళిక రూపొందించబడింది. ప్రణాళికా సమితిలో జరిపిన సంప్రదింపులలో, వార్షిక ప్రణాళికకు లభ్యంకాగల వనరులు రూ. 56 కోట్లు మాత్రమేనని సూచించబడింది—ఇందులో రాష్ట్రపు వాటా రూ. 13 కోట్లు, రాగల కేంద్ర సహాయం రూ. 43 కోట్లు. అయితే అభివృద్ధి ఆవశ్యకతనుబట్టి ప్రణాళికా పరిమితిని ఈ స్థాయికి కుదించటం అసాధ్యం అనే విషయాన్ని గుర్తించి, బడ్జెట్ 1970-71లో రాష్ట్ర ప్రణాళిక పథకాలకుగాను మొత్తం రూ. 77.39 కోట్లను కేటాయిస్తోంది—రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ తన వనరులద్వారా నిర్వహించుకోగల కార్యక్రమాలతో సహా.

ఈ చెప్పిన రూ. 77.39 కోట్ల వ్యయానికి అదనంగా, తర్వాత రూ. 15 కోట్లు వ్యయం చేయాలని ప్రతిపాదించబడింది—ఇది తెలంగాణా, రాయలసీమ, కోస్తా జిల్లాల్లో మిగతా వెనకబడ్డ ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి కోసం. ఇదనపు కేటాయింపులోనుంచి, 1970-71లో గిరిజనుల అభివృద్ధికై రూ. 2 కోట్లను సమకూర్చాలనికూడా వుంది.

మొత్తం రూ. 77.39 కోట్లవ్యయంలో, తెలంగాణా ప్రాంత పథకాలకు రూ. 21.50 కోట్లు, ఆంధ్రకు రూ. 47.89 కోట్లు ఖర్చు అవుతై. ప్రణాళిక వ్యయంలో భారీ భాగం విద్యుచ్ఛక్తి, నీటి సాగు రంగాలకే వినియోగం అవుతూవుంటుంది, వరసగా రూ. 34.57 కోట్లు, రూ. 12.85 కోట్లు. గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలకు అగ్రస్థానం చూపుతూవున్నాం, ఇందుకు రూ. 7 కోట్ల ఖర్చులవుతుంది. భారీప్రాజెక్టుల్లో, నాగార్జునసాగర్ పై వ్యయం రూ. 10.20 కోట్లు వుంటుంది—ఆనకట్టకు రూ. 0.20 కోటి, మిగతాది సుమారు సమానంగా రెండు కాలవలకు. పోచంపాడు ప్రాజెక్టుకు రూ. 6 కోట్లు తుంగభద్ర దిగువ కాలవకు రూ. 2 కోట్లు, పరిశ్రమలకు కేటాయింపు రూ. 3.28 కోట్లకు (1969-70 లో రూ. 2.28 కోట్లుమాత్రమే) పెంచబడింది. గ్రామాలకు నీటిసప్లై పథకంకింద, తర్వాత దశలో రూ. 50 లక్షల నుంచి 1970-71 లో రూ. 150 లక్షలకు కేటాయింపును పెంచాలని ప్రతిపాదించబడింది.

1970-71 వార్షిక ప్రణాళికసహాయం విషయమై కేంద్రప్రభుత్వం ఇదమిద్ధమని ఇంతవరకూ ఏమీ తేల్చలేదు. కేంద్రసహాయం రూ. 56.83 కోట్లు వుండగలదని బడ్జెట్ లో భావించాం. ఇందులో, గ్రాంటుల రూపంలో రూ. 11.58 కోట్లు, ఋణరూపంలో రూ. 45.25 కోట్లు లభ్యంకావచ్చు.

ఇక ఆర్థిక వ్యవహారాల వివరాల్లోకి వెళ్లేముందు, మామూలుగా ముఖ్యమైన కొన్నివిషయాలగురించి ప్రస్తావిస్తాను :

(i) ఆర్థికసంఘం: సహాయకార్యక్రమాలు అధికమవుతున్నాయ్—కాగా అనివార్యం. శాంతిభద్రతల అవసరాలు: వ్యవసాయపు అనిశ్చిత పరిస్థితి—వీటి దృష్ట్యా వనరులపై తాకిడీఎక్కువ అవటంమనస్సుకు కొంచెం ఆలోచన కలిగిస్తూనే వుంది. ఈసందర్భంలో అయిదవఆర్థికసంఘం తీర్పునుగురించి ప్రస్తావించటం సముచితంగా వుంటుందనుకుంటాను. ఈతీర్పు ప్రస్తుత ఆర్థికసంవత్సరంనుంచి అమలులోకివచ్చింది. గతసమావేశంలో ఈతీర్పుయొక్క సంగ్రహపాఠాన్ని నివేదించటం జరిగిందని గౌరవసభ్యులకు గుర్తువుండి వుంటుంది. పరిస్థితి స్థూలంగా ఇలావుంది:

(రూ. కోట్లు)

	నాల్గవ ఆర్థిక సంఘం 1966—71	అయిదవ ఆర్థిక సంఘం 1969-74
(i) పన్నులు, సుంకాల కేటాయింపు	166.63	274.27
(ii) 275 (1) సూత్రం ప్రకారం గ్రాంట్లు	67.55	65.01
	234.18	339.28

అయిదవ ఆర్థికసంఘం తీర్పుఫలితంగా, నాల్గవ ఆర్థికసంఘం తీర్పులోకన్నా రాష్ట్రానికి అధిక కేటాయింపు లభించింది—ఈతీర్పు వర్తించే అయిదేళ్ళగడువుకు రూ. 105.10 కోట్లు అన్నమాట. అయితే రాష్ట్ర ఆర్థికస్థితిని స్థిరంగావుండే పరిస్థితి రాగలదన్న మన ఆశమాత్రం నెరవేరలేదు—ఈసంఘం మన అనివార్య బాధ్యతలను పూర్తిగా అంగీకరించలేదు.

(ii) తెలంగాణా మిగుళ్ళు:

తెలంగాణా అభివృద్ధికోసం ప్రభుత్వం ఎంతదీక్షతో, నిశ్చయంతో కృషిచేస్తోందో సభ్యులకు పూర్తిగాతెలుసు. ఈ బడ్జెటు సమర్పించబడే సమయానికి భార్గవ సంఘపు నివేదిక లభ్యంకాగలదని ఆశించాం. ఈవేళ రేడియోలో విన్నాము. కాని ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఇంకా ప్రచురించవలసివుంది. ఆ తర్వాత, తెలంగాణా ప్రత్యేక కేటాయింపుల విషయాన్ని సుస్పష్టంగా అంకెల్లోవివరించటానికి వీలవుతుంది,

(iii) రాయలసీమ ప్రణాళిక, అభివృద్ధిసంస్థ:

రాయలసీమకై ఒక ప్రణాళిక, అభివృద్ధిసంస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈసంస్థలో పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లు, జిల్లాపరిషత్తుల అధ్యక్షులు, తదితరులు సభ్యులుగా వుంటారు. క్షామాన్ని నిర్మూలించి, ఆ ప్రాంతంలో అభివృద్ధిని వేగిరపరచటానికి కావలసిన కార్యక్రమాలను ఈ సంస్థ నిర్వహిస్తుంది. సంస్థ ఆలోచనలు ప్రారంభించి,

ఉపసంఘాలు వివిధ జిల్లాల్లో పర్యటించినై. ఎంతో కాలంగా క్షామపీడితంగా వున్న రాయలసీమ సత్వర అభివృద్ధికి ఈ సంస్థ ఏర్పాటు దోహదపడగలదు.

(iv) గిరిజన సంక్షేమం :

సంఘంలోని దుర్బల వర్గాలు, ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, జాతులు, మిగతా వెనకబడిన వర్గాల ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలను సత్వరంగా అమలు జరుపవలసిన ఆవశ్యకతను ఇదివరకటిలోకన్న ఎక్కువగా ప్రభుత్వం గుర్తించింది. గిరిజన సంక్షేమానికై సమగ్ర పథకాన్ని అమలుచేయాలని ప్రతిపాదించబడింది— నాల్గవ ప్రణాళిక లోని మిగతా గడువుకు రూ. 10 కోట్లు ప్రత్యేకంగా కేటాయించబడినై. వ్యవసాయం, చిన్న నీటి సాగు, వరపతి సౌకర్యాలు రవాణా అభివృద్ధి వగైరా కార్యక్రమాలు ఈ పథకంలో చేర్చబడుతై. రాష్ట్రంలోని షెడ్యూల్డు ప్రాంతాల్లో ఇంకా వ్యాప్తిలో వున్న మధ్యవర్తి కౌలు విధానాలను రద్దుచేసేందుకై ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మహాల్స (రద్దు, రైత్వారీలోకి మార్పు) నిబంధన 1969 ని, ఆంధ్రప్రదేశ్ ముట్టాస్ (రద్దు, రైత్వారీలోకి మార్పు) నిబంధనలు 1969 ని జారీచేసింది. గిరిజనేతరులకు భూమిని బదిలీచేసే విషయమై ఇంకా కొన్ని నిబంధనలు నిర్దేశించబడినై. గిరిజనుల అప్పులను తగ్గిస్తూ, ఈ అప్పుల విషయంలో మారిటోరియమును ప్రవేశపెడ్తూ, ఒక నిబంధన త్వరలో అమలులోకి వస్తుంది. రాష్ట్రంలోని షెడ్యూల్డు ప్రాంతాలన్నిటిలో గిరిజనేతరులకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిషేధిస్తూ, ప్రభుత్వం ఇదివరకే ఉత్తర్వులను జారీచేసింది. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు జాతుల కార్పొరేషన్‌ను బలపరచటానికి, వ్యాపార బ్యాంకుల నుంచి గిరిజనులకు తగిన పరపతి సౌకర్యాలు సమకూర్చటానికి తగు ఏర్పాట్లు జరగాలని ప్రతిపాదించబడింది.

(v) షెడ్యూల్డు కులాల, మిగతా వెనకబడ్డ వర్గాల సంక్షేమం :

షెడ్యూల్డు కులాల, మిగతా వెనకబడ్డ వర్గాల సంక్షేమ విషయమై, వచ్చే సంవత్సరం మరింత విస్తృత కార్యక్రమాన్ని నిర్వహించాలని వుంది. మిగతా వెనకబడ్డ వర్గాల జాబితాను తయారుచేయటానికని ఏర్పాటుచేయబడిన సంఘపు నివేదిక త్వరలో అందగలదని అనుకుంటున్నాం.

(vi) బంజరు భూముల కేటాయింపు :

సంఘంలోని నిరుపేద వర్గాల ఆర్థిక పరిస్థితులను చక్కబరచే విధానంలో ఒక భాగంగా ప్రభుత్వం ప్రభుత్వ భూములను పేదలకి పంపిణీ చేసే విషయమై ప్రాముఖ్యం చూపుతోంది. ఈ సందర్భంలో ఒక ప్రత్యేక తీవ్ర కార్యక్రమము 1969 నవంబరు ఒకటవ తేదీ నుంచి అమలుపరచబడుతోంది. గ్రామ తాలూకా సంఘాలను ఏర్పాటు చేయటం, స్థానిక ప్రతినిధులు కార్యక్రమాల్లో పాల్గొనేట్టు చేయటం— ఇత్యాది ఈ కార్యక్రమంలో చేర్చబడినై. 2 లక్షల ఎకరాల భూమి అప్పుడే పంచబడింది. ఈ తీవ్ర కార్యక్రమం వలన భూమి లేని పేదల ఆర్థిక పరిస్థితులు బాగుపడటమే కాక, భూ వసతుల అధిక వినియోగం ద్వారా ఉత్పత్తి కూడా పెరగగలదు.

(vii) భూ సంస్కరణలు :

భూ సంస్కరణలను సత్వరపరచే ప్రభుత్వ విధానం దృష్ట్యా భూమి పరిమితుల చట్టం క్రింద తీసేసుకునే భూములకై భూస్వాములకు నష్టపరిహారంగా రూ. 50 లక్షలు కేటాయించబడినై. ఈ విధంగా మిగులు భూములను తీసేసుకోవటం, భూమిలేని పేదలకు వాటిని పంచటం సత్వరంగా జరగటాని వీలవుతుంది.

(viii) ఒంగోలు జిల్లా ఏర్పాటు :

రాష్ట్రములో 21 వ జిల్లా, కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాలోని భాగాలతో కొత్త జిల్లా ఒంగోలు జిల్లా ఏర్పాటవటం సభ్యులకు తెలుసు. ఈ ప్రాంతాల ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ఇందువలన పరిపాలనా నిర్వహణ ఏర్పాట్లు ఇంకెక్కువ బాగా ఉంటై. ప్రభుత్వ కార్యక్రమాలు, మామూలివి, అభివృద్ధిపరమైనవి ఇంకెక్కువ పటిష్టంగా అమలుజరుగగలవు. అయితే అభివృద్ధి సమస్యలకు కేవలం పరిపాలనా నిర్వహణలోని మార్పులే పరిష్కారం కాకపోవచ్చు కాని అభివృద్ధి కార్యక్రమాలు ఒక విధంగా నిర్దిష్ట పరిపాలనా విషయాలుగా గోచరిస్తయ్. ఈ పనిని సులభతరం చేయటానికి ఈ ఏర్పాట్లు ఉపయోగపడుతై. వాటి ప్రాముఖ్యం అది.

(ix) సిబ్బంది సంక్షేమం

ఉద్యోగుల సంక్షేమంపట్ల ప్రభుత్వం సర్వదా అత్యంత శ్రద్ధాసక్తులను చూపుతూ వస్తోంది. ఈ మధ్యకాలంలో ఉద్యోగులకు సహాయపడేందుకై ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ ముఖ్య కార్యక్రమాల సంగ్రహ పాఠాన్ని విడిగా అందజేయటమైంది.

ఇక ఆర్థిక వ్యవహారాల గురించి ప్రస్తావిస్తాను.

1968-69 లెక్కలు

ఇప్పుడు అందుబాటైన 1968–69 సంవత్సరపు లెక్కలు ఈ ఏడాది రూ. 8 54 కోట్ల రివిన్యూ మిగులును సూచిస్తున్నయ్.—రివిన్యూ వసూళ్లు రూ. 238.60 కోట్లు, రివిన్యూ ఖర్చు రూ. 230.10 కోట్లు. ఆర్థిక వ్యవహారాలన్నిటిని కలిపిచూస్తే, మొత్తం తరుగుదల రూ. 5. 27 కోట్లు వుంది. 1968–69 ఆఖరుకు రొక్కపు నిల్వ రూ. (—)0.97 కోటి వుంది—రూ. 4.30 కోట్ల ప్రారంభపు రొక్కపు నిల్వలను లెక్కలోకి తీసుకుంటె,

1969-70 సవరించిన అంచనాలు

రివిన్యూ ఖాతా :

బడ్జెట్ అంచనాలు రూ. 254.79 కోట్లు వుంటె, ఈ పఏడాది రివిన్యూ వసూళ్లు రూ. 255 కోట్లు ఉండవచ్చు. రివిన్యూ ఖర్చు రూ. 281.76 కోట్లు ఉండవచ్చు—బడ్జెట్ అంచనాల ప్రకారం రూ. 267.36 కోట్లు.

ఉద్యోగుల జీతాల్లో, అలవెన్సుల్లో పెరుగుదలకు అయ్యే అదనపు ఖర్చును భరించేందుకై వివిధ పద్దుల కింద బడ్జెట్ అంచనాల్లో కేటాయింపులు మొత్తంగా చేయబడినై. అవసరాల కనుగుణంగా వివిధ పద్దులకింద ఈ మొత్తం పంపిణీ చేయబడింది. తుఫాను బాధితుల సహాయంకోసం సత్వర రిలీఫ్ చర్యల నరికట్టేందుకు అదనపు ఖర్చు సవరించిన అంచనాల్లో కేటాయింపు చేయబడింది.

పెట్టుబడి వ్యయం :

1969-70 బడ్జెటులో రూ. 39.74 కోట్ల మొత్తపు పెట్టుబడి వ్యయం సమకూర్చబడింది. పెట్టుబడి వ్యయం కింద సవరించిన అంచనా రూ. 40.91 కోట్లుగా నిర్దేశించబడింది.

మొత్తంమీద పరిస్థితి :

ఇందాక సూచించిన సవరించిన అంచనాల దృష్ట్యా, 1969-70 వ్యవహారాల ఫలితంగా, మొత్తంమీద రూ. (—) 13.46 కోట్ల తరుగు ఏర్పడవచ్చు. ముగింపు రొక్కపు నిల్వ రూ. (—) 14.43 కోట్లు ఉంటుంది. అయితే రాష్ట్ర ప్రణాళికకు అదనంగా కేంద్ర సహాయం రూ. 26.75 కోట్ల మేరకు లభించగలదని బడ్జెట్‌లో భావిస్తున్నాం. ఈ ఆశ ఎంతవరకు నెరవేరుతుందో, దానిమీద ఆధారపడివుంటుంది తుది పరిస్థితి.

1970-71 బడ్జెట్ అంచనాలు

రివిన్యూ వసూళ్ళు :

1969-70 లో సవరించిన అంచనాల ప్రకారం మొత్తం రివిన్యూ రూ. 225 కోట్లు అని అనుకున్నాం. 1970-71 లో బడ్జెట్ అంచనాల ప్రకారం మొత్తం రివిన్యూ రూ. 265.96 కోట్లు. ఈ పెరుగుదలకు ముఖ్యకారణాలు—ఆంధ్ర ప్రాంతంలో మద్యపాన నిషేధాన్ని రద్దుచేయుట వలన ఎక్సైజు క్రింద లభించిన అధిక ఆదాయమూ, కేంద్ర పన్నుల్లో రాష్ట్రపు వాటా పెరగటమూనూ. కేంద్రం ప్రతిపాదించే పథకాలకు లభించే రూ. 6.91 కోట్ల గ్రాంటు, రాష్ట్ర ప్రణాళికకు

కేంద్రం నుంచి లభించగల రూ. 11.58 కోట్ల గ్రాంటు కూడా లెక్కలోకి తీసుకోనబడినై.

రూ. 236.43 కోట్ల రెవిన్యూ ఖర్చును బడ్జెటు ప్రతిపాదిస్తోంది–ప్రణాళికకు చెందని కార్యక్రమాలకు రూ. 247.94 కోట్లు, రాష్ట్ర ప్రణాళికకు రూ. 11.58 కోట్లు, కేంద్రం ప్రతిపాదించే పథకాల కింద రూ. 6.91 కోట్లు. 1969–70 సవరించిన అంచనాల్లోని రూ. 260.33 కోట్లతో పోలిస్తే ప్రణాళికకు చెందని ఖర్చు పైకి తగ్గినట్టు కన్పిస్తుంది. దీనికి కారణం ముఖ్యంగా అనావృష్టి తుఫానుల విషయంలో ప్రభుత్వమందిచ్చే సహాయాన్ని అంచనాల్లో చేర్చకపోవటం.

పెట్టుబడి వ్యయం :

ప్రణాళికకు చెందిన, ప్రణాళికకు చెందని పథకాలపై పెట్టుబడి వ్యయం 1970–71 లో రూ. 39.46 కోట్ల వరకూ వుండవచ్చు. ప్రణాళికకు చెందని కేటాయింపు–పెట్టుబడికి చెందిన కొద్దిపాటి అంశాలు —రూ. 3.96 కోట్లు —1969–70 సవరించిన అంచనాల ప్రకారం రూ. 3.81 కోట్లు ప్రణాళికపై పెట్టుబడి వ్యయం రూ. 35.50 కోట్లు వుంటుంది. ప్రణాళిక వివిధ రంగాల్లో భారీ ప్రాజెక్టుల కేటాయింపుకూడా ఇందులో ఇమిడి వుంది—వీటి వివరాలు ఇందాక ప్రస్తావించాను.

పబ్లిక్ ఋణం :

ఈ ఏడాది ప్రకటించే ఓపెన్ మార్కెట్ ఋణం ద్వారా వచ్చే వసూళ్లు రూ. 18 కోట్లు వుంటై. ఇక ఈ ఏడాది తిరిగి చెల్లించవలసిన ఋణాలకుగాను రూ. 5.49 కోట్లు బడ్జెటులో చేర్చబడినయి. చిన్న పొదుపు ఉద్యమం ద్వారా, నికరంగా రూ. 8 కోట్లు లభించవచ్చునని అనుకుంటున్నాం. ప్రభుత్వ ఉద్యోగులకు పెళ్ళిళ్ళ—అడ్వాన్సుల కింద బడ్జెట్‌లో రూ. 6 లక్షలు కేటాయించబడినై.

మొత్తంమీద పరిస్థితి :

ఈ చెప్పిన అంచనాల ప్రకారం, రెవెన్యూ ఖాతా కింద రూ. 0.47 కోటి తరుగు వుంటుంది. పెట్టుబడి వ్యవహారాలు, పబ్లిక్ ఋణం, పబ్లిక్ అకౌంట్ వీటన్నిటినీ లెక్కలోకి తీసుకుంటే, మొత్తంమీద రూ. 14.30 కోట్ల మిగులు వుంటుంది.

రొక్కపు నిలవ :

ఇంతకు మునుపు చెప్పినట్లు 1970-71 సంవత్సరం రూ. 14.43 కోట్ల తరుగు రొక్కపు నిల్వతో ప్రారంభం కావచ్చు. ఈ ఏడాది ఆర్థిక వ్యవహారాల మిగులు దృష్ట్యా, 1970-71 సంవత్సరం రూ. 0.13 కోటి తరుగు రొక్కపు నిలవతో ముగియవచ్చు.

ఇక బడ్జెట్‌లో అదనంగా చేసిన కొన్ని ముఖ్య కేటాయింపుల గురించి క్లుప్తంగా ప్రస్తావిస్తాను :

(i) గాంధీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా, హరిజన సంక్షేమంకోసం షెడ్యూల్డు జాతుల సంక్షేమంకోసం 1969-70 లో ఒక కోటి రూపాయలు ప్రత్యేకంగా కేటాయించినట్లు గౌరవ సభ్యులకు తెలుసు. అభివృద్ధి వేగాన్ని కొనసాగించేందుకు కావలసిన కేటాయింపులు బడ్జెటులో చేయబడినై. షెడ్యూల్డు కులాలు జాతులు, మిగతా వెనుకబడ్డ వర్గాలకు ఇళ్ల స్థలాలను సమకూర్చేందుకై భూమి సేకరణకుగాను కేటాయింపు కోటి రూపాయలకు పెంచబడింది.

(ii) పోలీసు బలగాన్ని బలపరచటానికి రూ. 15 లక్షలు. పోలీసు వాహనాల మార్పిడికి కొనుగోలుకు రూ. 15 లక్షలు 1969-70 బడ్జెటులో కేటాయించబడినై. 1970-71 లో ఇంకా కొంత అభివృద్ధిని చేకూర్చాలని వుంది ఇందుకని బడ్జెట్ అంచనాల్లో రూ. 50 లక్షలు కేటాయించబడినై.

(iii) విద్యపై ఖర్చు ఏటేటా పెరుగుతోందనే సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. 1970-71 బడ్జెటులో విద్యకుగాను రూ. 54.60 కోట్లు కేటాయించబడింది. 1969-70 సవరించిన అంచనాల కేటాయింపు రూ. 52.95 కోట్లు వైద్య విద్య, షెడ్యూల్డు కులాల విద్య, అలాగే షెడ్యూల్డు జాతుల, మిగతా వెనకబడ్డ వర్గాల విద్య—వీటి కేటాయింపులనుకూడా లెక్కలోకి తీసుకుంటే, 1970-71లో విద్యపై మొత్తం ఖర్చు రూ. 60 కోట్లను మించి వుండవచ్చు.

(iv) మురికి పేటల నిర్మూలనానికిగాను ఆర్థిక సహాయాన్ని సమకూర్చేందుకై, మోటారుబండ్ల పన్నుల విషయంలో ఆదాయ నష్టంక్రింద పురపాలక సంఘాలకు ఇచ్చే నష్ట పరిహారపు డబ్బును అధికం చేయాలని ప్రతిపాదించబడింది. ఇందుకై రూ. 26.21 లక్షలు బడ్జెట్‌లో కేటాయించబడినై. మురికి పేటల నిర్మూలనానికి ఉద్దేశింపబడిన నిర్దిష్ట పథకాలకు ఈ మొత్తం మంజూరు చేయబడుతుంది.

(v) రాష్ట్రపు వివిధ ప్రాంతాలలో విస్తృతంగా జరిగిన నష్టం దృష్ట్యా సమగ్ర సహాయ పథకాన్ని చేబట్టటం శాసన సభ్యులకు తెలుసు. రూ. 34 కోట్ల కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఇందుకు తగిన కేటాయింపు 1969-70 సవరించిన అంచనాల్లో చేయబడింది.

(vi) ముసలితనపు పించన్ల క్రింద రూ. 115 లక్షలు కేటాయించబడినై.

బడ్జెట్‌లో పన్నుల ప్రతిపాదనలులేవు. అంతమాత్రాన మనం జేఘర్వాగా వుండటానికి వీలులేదు. నిజమే, ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధ చట్టాన్ని రద్దు చేసినందువలన అదనపు ఆదాయం లభిస్తుంది. కాని మన అవసరాలూ పెరుగుతూనే ఉన్నాయి. ఏదో వ్యవస్థ ముందూ కాల్లాగా వుండాలని వుంటెతప్ప, లేకపోతే, ప్రజలకిచ్చిన మాటలను నెరవేర్చేందుకుగాను క్రొత్త పన్నుల విధానాలను మనం అన్వేషించవలసి వుంటుంది.

అయిదవ ఆర్థిక సంఘం, వస్త్రాలు, పంచదార, పొగాకులపై అదనపు సుంకాన్ని విధించే పథకాలను తిరిగి పరిశీలించవలసిందిగా సిఫార్సు చేసింది. జాతీయ అభివృద్ధి మండలి ఈ విషయం గురించి చర్చలు జరిపి, ఒక నిర్ణయానికి రావలసి వున్నది. రాజ్యాంగంలోని 269 సూత్రంలో నిర్దేశించిన పన్నులగురించి కూడా పరిశోధించవలసిందిగా సూచించబడింది. ఈ పన్నుల విషయంలో తీసుకునే నిర్ణయాల ఫలితంగా రాష్ట్రంలో వనరుల పరిస్థితి మెరుగు కావచ్చునని అనుకుంటున్నాం.

నా ప్రసంగాన్ని ముగించేముందు, మన ప్రణాళికా విజయం అనేది చాల వరకు అదనపు కేంద్ర సహాయంపై ఆధారపడి వుంటుందనే సత్యాన్ని ఉద్ఘాటిస్తున్నాను. కేంద్ర ఋణ సహాయంతో ప్రారంభించిన భారీ అభివృద్ధి కార్యక్రమాల విషయమై పెరిగిపోతున్న మన అప్పుల తిరిగి చెల్లింపులో కొన్ని సర్దుబాట్లను చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం. మన కోరికలకు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోంటుందనే నమ్ముతున్నాం. అయితే, కచ్చితంగా మనం ఆర్థిక నియమాన్ని మనం పాటించాలని, ఖర్చులో కచ్చితంగా పొదుపును సాధించేట్టు చూడాలని మళ్ళీ ఉద్ఘాటిస్తున్నాను. ఆర్థిక స్థిరత్వాన్ని, రాష్ట్రంలో సర్వతోముఖ అభివృద్ధిని సాధించటం ఈ ఏడాది మన కర్తవ్యంగా వుండాలి.

నా ప్రసంగాన్ని ఓపికగా విన్నందుకు అధ్యక్షులకు, గౌరవ సభ్యులకు కృతజ్ఞత చెప్పుకుంటున్నాను. మీ అనుమతితో, ఇప్పుడు 1970-71 రాష్ట్ర బడ్జెటును సమర్పిస్తున్నాను.

జై హింద్ !

APPENDIX

Speech of Sri K. Vijaya Bhaskara Reddy, Minister for Finance, presenting the Budget for 1970-71 to the Andhra Pradesh Legislature on the 19th February, 1970.

SIR,

I rise to present the Budget of Andhra Pradesh for 1970-71.

The Budget for the year has been formulated against the background of the developing economic situation in the State and in the country. I shall, therefore, briefly touch upon the main features of the economic conditions in the State during this year, before proceeding to discuss the budgetary prospects for the year to come.

ECONOMIC TRENDS

As the Honourable Members are aware, Nature was unusually unkind to us in the recent past; the successive failures of the monsoons, the severe cyclones that hit the coastal districts in quick succession, and the heavy rains that came on the top of the cyclones, disrupted the agricultural economy beyond measure. The very good production level of 75.82 lakh tons of foodgrains achieved in 1964-65 fell to 60.01 lakh tons in 1965-66; rose to 68.23 lakh tons in 1966-67 and 70.79 lakh tons in 1967-68; but registered a sharp decline in 1968-69 when it came down as low as 55.68 lakh tons. With the damage suffered during this year due to cyclones and rains, the overall position is not likely to be encouraging. In a predominantly rural economy like ours, the overall economic situation is closely linked with the fortunes of agricultural production and with the gloomy pitcure in the agricultural front, it is easy to imagine the serious stress and strain that our economy is facing.

The trends in the field of industrial production are also mixed, though there has been a substantial increase in production in certain sectors such as sugar, machine tools and cement products. In respect of employment the reduced investment levels in the State and Central Plans and lower investments in the private sector have necessarily led to a diminution in the employment opportunities.

I shall now give a brief review of the activities and programmes of the various departments.

AGRICULTURE

The High-yielding varieties programme and the Multiple cropping programme continue to form the main planks of the new strategy of agricultural production. During the year 1970-71, it is programmed

to cover 14.80 lakh acres under paddy, 3.80 lakh acres under hybrid millets, 1 lakh acres under hybrid maize and 1 lakh acres under improved Mexican wheat as against 10.33 lakh acres, 2 lakh acres, 0.90 lakh acres and 0.22 lakh acres respectively during 1969-70. In order to achieve these targets, the production of quality seeds, supply of fertilizers and pesticides, expansion of irrigation potentialities and the organisation of farmers' training and education programmes have been intensified. The seed processing units proposed to be located at Mahadevamangalam, Malthumeda and Samalkot are in the final stages of completion and are expected to start functioning from 1970-71. To guide the farmers in the judicious use and application of fertilizers, it is proposed to establish three more soil testing laboratories in the districts of Visakhapatnam, Warangal and Adilabad. Soil Conservation work will be considerably stepped up to cover 1.60 lakh acres in 1970-71 as against 0.90 lakh acres in 1969-70. Demonstrations on dry farming both in red and black soil area of Rayalaseema region are proposed to be undertaken. The Government have accepted the offer of assistance of the Canadian Government for the investigation of underground water in the vicinity of Hyderabad city and environs. The Indo-French Project for the agricultural development planning in the semi-arid zone of Andhra Pradesh is being located in Anantapur district. The French Government have offered assistance for three years for schemes involving behavioral trials of new varieties and species with reference to the agro-climatological situation in the area, optimum water requirements of plants and adoptation of techniques and equipment for better water utilisation.

The Agro-Industries Corporation made substantial progress during the year and the profits made by the Corporation to the end of June 1969—though small—augurs well for the future. The Corporation has secured a large fleet of crawler tractors and it is proposed to reclaim large areas of virgin land in the project areas to bring them under irrigation. Substantial work was also done by the Corporation in the field of ground water exploitation. The Corporation proposes to initiate action to develop necessary markets in the project areas, especially, Nagarjunasagar and Pochampad under the centrally sponsored scheme of development of infra-structure market complexes.

CO-OPERATION

The Co-operative Central Banks advanced Rs. 25.04 crores through the Primary Agricultural Credit Societies as short and medium term loans for agricultural purposes during 1968-6 , as against Rs. 20.53 crores in 1967-68. During 1969-70, a traget of Rs. 40

crores is likely to be achieved. With a view to fill in the gaps in the field of agricultural credit between the demand and the amount provided by the co-operative central banks, the Reserve Bank of India have evolved a scheme whereby the commercial banks would provide agricultural credit to the farmers through select agricultural credit societies in the area of weak co-operative central banks. This scheme has been accepted by the State Government and will be implemented in the area of thirteen central banks. It is expected that the commercial banks would commence financing the farmers through the co-operatives from the ensuing Kharif season.

The Land Mortgage Banks are expected to reach a lending target of Rs. 25 crores in the year 1969-70. The target for 1970-71 is Rs. 28 crores. So far, seventy area development schemes have been formulated involving a financial outlay of Rs. 36.22 crores for the development of 2.45 lakh acres in 1969-70. The Agricultural Refinance Corporation has so far sanctioned 44 schemes.

The Government are evolving various measures to ensure that the institutional financing agencies in the field of agricultural credit serve the needs of the small farmer, who, for various reasons, has not received due attention from the dispensers of credit.

Dairy Development

The Milk Powder Factory, Vijayawada went into production during April, 1969. With the commencement of the flush season from October, 1969, production of by-products like skim milk powder and ghee were undertaken. This facilitated the fulfilment of the long awaited desire of the producers of that area for the acceptance of their entire marketable surplus.

Another important programme to be implemented during 1970-71 relates to the strengthening of the co-operative sector for undertaking primary collection of rural milk on the pattern of Anand area of Gujarat State. Towards this, as a first step, it is proposed to organise 100 Co-operatives in the milk shed areas of Krishna and Guntur districts. These Co-operatives will serve as media for all improvements in the dairy field such as meeting credit requirements, supply of cattle feed, and sharing in the management of activities at the collection centres and training of leadership.

A milk cooling centre is being established at Mydukur in Cuddapah district during 1969-70. A full-fledged dairy to handle 10,000 litres of milk a day will be developed at Kurnool during 1970-71. A milk cooling centre is likely to be set up at Anantapur in the coming year.

IRRIGATION.

In respect of Nagarjunasagar Project all the works necessary for letting out water in the first 57 miles of the right main canal and in the branches and distributaries to cover an ayacut of 6.77 lakh acres have been completed. Like-wise, all the necessary works for allowing water in the first 58 miles of the left main canal and in the branches and distributaries for serving an ayacut of 2.30 lakh acres have been completed. The Government of India have recently agreed to sanction additional funds to the extent of Rs. 100 lakhs for the expenditure on the Nagarjunasagar Left Bank Canal during the year 1969-70, bringing the total programmed outlay on the project during the year to Rs. 11.40 crores. The total expenditure on the Project so far is Rs. 153.68 crores. The programme for the year 1970-71, envisages an outlay of Rs. 10.20 crores during the year.

The work on the dam and canals of Pochampad Project is in good progress. During 1969-70, the Plan allotment was enhanced to Rs. 6 crores and in addition, an amount of Rs. 1 crore was provided by the Government of India, taking the total annual outlay on the Project to Rs. 7 crores. With the increased outlay, the progress on the project has been stepped up and an accelerated programme has been taken up with a view to creating an irrigation potential of 40,000 acres by June, 1970. During 1970-71, the outlay on the project is expected to be Rs. 6 crores.

Sanction has been accorded for the Godavari Barrage scheme at an estimated cost of Rs. 26.59 crores. It is proposed to start the work on this in the current year. The work will be speed up in the coming year.

The importance attached by the Government to the drainage schemes in Krishna-Godavari delta is already known to the House. It was originally proposed to commence the work with the funds provided by the drainage cess collections. The collection of drainage cess could not, however, be undertaken due to the damage caused by the cyclone havoc in the coastal districts. Thanks to the loan assistance of Rs. 3 crores offered by the Government of India for expenditure during the current year, works of a total value of Rs. 9 crores are under implementation. During the year 1970-71, it is proposed to make a beginning in the collection of drainage cess and execute a programme of the order of Rs. 5 crores.

The draft scheme for improvements to Nizamsagar Project under the Betterment Levy Act was published in December, 1969. The final notification has also been published and detailed estimates are under finalisation.

The Proforma estimates of Pulivendla Project have been sent to the Central Water and Power Commission and Planning Commission for clearance. The work on the scheme is expected to be started as soon as the first instalment of betterment levy is collected. The Andhra Pradesh Co-operative Central Land Mortgage Bank has prepared a scheme for advancing loans to ryots for enabling them to pay advance betterment levy.

Action has been taken to finalise the project estimates in respect of Vamsadhara Project I Stage and it is expected that the approval of Central Water and Power Commission will be secured shortly.

As regards Somasila Project in Nellore District, investigation is in progress and the Project Report will be sent to Government of India after the completion of investigation.

The work on the Nizamsagar remodelling will be commenced as soon as the betterment levy is collected. Particular attention will be paid to the repairs of the distributaries. It is hoped to make a provision of Rs. 25 lakhs in the Plan of 1970-71 for this purpose by suitable reappropriations.

A total of 586 and 640 Minor Irrigation works in Andhra and Telangana respectively are under execution. Further, 147 works costing Rs. 78 lakhs have been taken up in Telangana Districts under the Special Telangana Development Programme. An additional potential of 61,000 acres is expected to be created by the end of 1969-70.

POWER

The available generating capacity in the State is about 580 M.W. and this is expected to increase to 1063 M.W. by the end of the Fourth Five-Year Plan (1973-74). On the demand side, the maximum power demand reached so far is 425 M.W. and this will rise to 1160 M.W. by 1973-74. On the basis of the anticipated load development, there is likely to be a power shortage from 1970-71 onwards. This will, however, be relieved towards the end of 1970 when Ramagundam unit of 62.5 M.W. would go into commission; but the power shortage will continue to grow in subsequent years, until Kothagudem III Stage (2×110 M.W.) and Lower Sileru (2×100 M.W.) are commissioned in 1972-73 and 1973-74 respectively.

The per capita consumption in the State which was 36 units in 1967-68 increased to 44 units in 1968-69 and is likely to increase to 51 units in 1970-71. Out of the total number of 27,307 towns and villages in the State, the number of villages electrified at the beginning

of the Fourth Plan (1969-70) was 5,757 and the number of pump-sets energised was 1,22,321. The programme of electrification in 1969-70 envisages electrification of 837 spill-over villages and 857 new villages in the usual plan, apart from 360 new villages in Telangana under Telangana Special Development Programme. The number of pump-sets energised in 1969-70 is likely to reach 40,600. The programme for 1970-71 is expected to cover 1,000 village including spill-over works, etc.

The work on the Srisailam Project is in brisk progress. The total expenditure incurred on the project so far is Rs. 25.67 crores. A provision of Rs. 3.50 crores has been made for the project for the year 1970-71.

INDUSTRIES

During the year, the State Government have undertaken efforts in various directions to accelerate the industrial development of the State.

The Atomic Energy Department of the Government of India have commenced the work on the setting up of a Rocket Launching Station on the east coast at Sriharikota Island in Nellore district. The State Government have extended various facilities for this project and it is expected that the investment in the project will, apart from its contribution to the technological development, also stimulate the economic activity in this region. The Government of India have agreed to set up a coal-based Fertilizer Plant at Ramagundam. The Zinc Smelter Plant at Visakhapatnam, is expected to be set up during the Fourth Plan period. The State Government are endeavouring to persuade the Government of India to locate a steel plant and scooter projects in Andhra Pradesh and are very hopeful about the results.

The Government of India have since decided to go ahead with the Tele-communication Cable Factory at Hyderabad at an estimated cost of about 9 crores. Another important development is the commencement of exploitation of lead, zinc and copper deposits at Agnigundala in Guntur district. As a first phase, the Bandlamuttu deposits have been taken up for exploitation recently. It is also hoped that the large scale exploitation of diamond deposits at Vajrakarur and Ramallakota and the asbestos deposits in Cuddapah district will be taken up shortly. The Government are keen on developing the mineral based industries in Rayalaseema and Telangana.

The State-owned Industrial Development Corporation has taken over the management of M|s. Indo-Nippon Precision Bearings Ltd. The work on the ball bearings project is in steady progress and it is expected to be commissioned during 1970-71. The Corporation to

taken up the promotion of Associated Glass Industries for the manufacture of crystal glass and hollow-ware by utilising quartz, which is available in abundance in our State. The Corporation has so far sanctioned financial assistance to nearly 90 projects covering a wide range of industrial activity. The promotion of a number of industries including mica processing, manufacture of tyres and tubes, foundry grade pig iron and electronic components is under the active consideration of the Corporation.

Over a period of thirteen years since its inception, the Andhra Pradesh State Financial Corporation has sanctioned loans amounting to Rs. 15.09 crores. It has also subscribed Rs. 34 lakhs towards debentures and Rs. 21 lakhs towards the share capital of various industrial units. During the year, the Corporation has offered 100% advance on the basis of collateral security, with the object of encouraging enterpreneurs with moderate means.

The Government of India have sanctioned a licence to the Nizam Sugar Factory Limited, to set up a new sugar factory at Zaheerabad with a crushing capacity of 1,250 tonnes of cane per day. The new unit will go into production in 1972-73.

The Government have also been taking various measures to strengthen the sugar industry in the co-operative sector. The services of the Agro-Industries Corporation have been enlisted to explore and exploit the ground water resources in each factory zone. The Government are also making efforts to set up new sugar factories in the co-operative sector, mostly in Rayalaseema and Telangana taking advantage of the irrigation potential created under the Nagarjunasagar Project, Pochampad, Rajolibanda diversion scheme and the Kurnool-Cuddapah canal. Nine schemes have been formulated for implementation, three in Telangana, three in Rayalaseema and the rest in relatively backward areas of the coastal region.

By suitable liaison with the State Bank at various levels, it has been possible to secure financial assistance from the State Bank of India to a large number of small scale units in the State during the year. The total number of units assisted by the State Bank of India in Andhra Pradesh is about 3,766, the amount advanced being of the order of Rs. 24.87 crores. The coverage in relation to the total number of units is one of the highest in the country. It is hoped that commercial banks will participate in a larger measure than in the past, in financing the small-scale industry..

Medical and Health.

